క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్

10-11-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక:231

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

'పట్టభద్రుల' ఎన్నికల్లో జనసేన!



హైదరాబాద్– రంగారెడ్డి స్థానంలో అభ్యర్థి

బిజెపికి ఇబ్బంది కరం

వేర్వేరుగా పోటీతో ఉభయ పార్టీలకు నష్టం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి సిద్ధపడుతోంది. కానీ అక్కడ జనసేన ను కలుపుకొని వెళ్ళేందుకు భారతీయ జనతా పార్టీ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వరంగల్– ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో నుంచి జనసేన ఇప్పటికే డాక్టర్ గడల శ్రీనివాస్ రావు అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించింది.

2లో

కాంగ్రెస్‌కు అగ్నిపరీక్ష!



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతే ఆ పార్టీకి భారీ డ్యామేజ్

పెరిగిపోనున్న ప్రభుత్వ వ్యతిరేకత

సొంత పార్టీలో అసంతృప్త స్వరాలు

గెలిస్తే మాత్రం భారీ అడ్వాంటేజ్

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అగ్నిపరీక్ష ఎదురుకానుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో సరికొత్త సవాల్ ముందుంది. ఒకవేళ పట్టభద్రులు గెలిపిస్తే రేవంత్ కు రాజకీయంగా తిరుగులేదు. ఒకవేళ మాత్రం వ్యతిరేకిస్తే పతనం ఖాయం. విద్యావంతుల ఓటు పరీక్ష ఇప్పుడు ఎదుర్కోవడం కాంగ్రెస్ పార్టీకి ఓకింత ఇబ్బందికరం. గెలిస్తే జోష్ ఉంటుంది. ఓడితే మాత్రం విపక్షాలకు పండగే. ముఖ్యంగా నిరుద్యోగుల్లో ఆగ్రహం ఉండడం కాంగ్రెస్ పార్టీని కలవరపరుస్తోంది. తమ కొంప ముంచుతుందా? అన్న అనుమానం కూడా అధికంగా ఉంది.

- మిగతా 3వ పేజీలో



'టిఆర్ఎస్' కు బలమైన పునాదులు!

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరో రెండేళ్ల వ్యవధి మాత్రమే ఉంది. దీంతో అన్ని రాజకీయ పక్షాలు దూకుడు పెంచాయి. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని చూస్తోంది. గులాబీ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతోంది. ఇంకోవైపు బిజెపి సైతం బలమైన వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఈ తరుణంలో అందరి దృష్టి కల్వకుంట్ల కవిత పై ఉంది.

వ్యూహాత్మక మార్గాన్ని ఎంచుకున్న కల్వకుంట్ల కవిత

తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే అజెండాగా..

గ్రౌండ్ లెవెల్ పాలిటిక్స్ లో కెసిఆర్ తనయ



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: కానీ ఆమె వ్యూహాత్మక మార్గం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం ఏసీ గదులకే పరిమితం కాకుండా.. ప్రకటనలు గుప్పించకుండా.. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయి సమస్యలు.. ముఖ్యంగా నీటి వనరులు, సాగునీటి ప్రాజెక్టులు, స్థానిక రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సమగ్ర అవగాహన పెంచుకోవడానికి ప్రాధాన్యమిస్తున్నారు. జిల్లాల వారీగా విస్తృతంగా పర్యటిస్తూ, ప్రాజెక్టుల వద్ద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ, పక్క గణాంకాలతో మీడియా సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలపై తనకున్న

- మిగతా 3వ పేజీలో



అమాంతం పడిపోయిన విరాళాలు

కేవలం రూ. 130.39 కోట్లకు పరిమితం

బిజెపికి తిరుగులేని సాయం

జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలకు పెద్ద ఎత్తున విరాళాలు వస్తుంటాయి. ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో ఆదాయం సమకూరుతుంది. తాజాగా భారత ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు సమర్పించిన తాజా విరాళాల నివేదిక ఆసక్తికరమైన గణాంకాలను వెలుగులోకి తెచ్చింది.

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: అయితే ఈ విరాళాల సేకరణలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వెనుకబడిపోయింది. 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో పొందిన రూ.517.39 కోట్ల విరాళాలు పొందిన కాంగ్రెస్.. 2025 – 26 నాటికి ఈ విరాళాల మొత్తం ఏకంగా 75% పడిపోయింది. కేవలం రూ.130. 69 కోట్లకు పరిమితం అయింది.


- మిగతా 2వ పేజీలో

వందేళ్ళ అద్వానీ!

దేశంలో బిజెపికి పునాదులు వేసిన బలమైన నేత

దేశ ఉప ప్రధానిగా, కేంద్ర హోం శాఖ మంత్రిగా తనదైన ముద్ర

101 పడిలోకి లాల్ కృష్ణ అద్వానీ



క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: భారతీయ జనతా పార్టీ అంటే ఇప్పుడు నరేంద్ర మోడీ, అమిత్ షా ద్వయం పేరు మాత్రమే వినిపిస్తుంది. కానీ మూడు దశాబ్దాల కిందట బిజెపి అంటే అటల్ బిహారీ వాజ్ పాయ్– లాల్ కృష్ణ అద్వానీ పేరు మార్మోగేది. జనసంగ్ పేరుతో రెండు పార్లమెంట్ స్థానాలతో ప్రారంభమైన ప్రస్థానంలో.. అనతి కాలంలోనే

మిగతా 2,లో




మారిన హనుమంతన్న!

సీఎం రేవంత్ పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా..

విమర్శించిన నోట పొగడ్తల వర్షం

సీనియర్ నేత విహెచ్ పైనే ఇప్పుడు చర్చ

2లో



ఇక పల్లె పోరు!

పంచాయితీ ఎన్నికలకు ముహూర్తం ఖరారు

ఈనెల 13న షెడ్యూల్ .. మూడు దశల్లో పోలింగ్

రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు

రాజకీయంగా వేడెక్కనున్న గ్రామాలు

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో మరో ఎన్నికలకు తెరలేచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాయి. ఎంపీటీసీలతో పాటు జడ్పిటిసిలకు ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చాయి. ఇప్పుడు గ్రామ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 13న పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ను అధికారికంగా ప్రకటించనుంది. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ఉత్కంఠ వాతావరణం ఏర్పడనుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 13219 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటికీ ఎన్నికలు మూడు దశల్లో జరగనున్నాయి. దీంతో పల్లెల్లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఆశావహులు అప్పుడే తమ ప్రయత్నాలను మొదలుపెట్టారు. మూడు విడతల్లో పోలింగ్.. గ్రామపంచాయతీలకు సంబంధించి మొదటి దశ పోలింగ్

- మిగతా 3వ పేజీలో

నిరుద్యోగులకు గుడ్ న్యూస్!

47 పోస్టులకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్

మైన్స్ అండ్ జియాలజీ శాఖలో ఖాళీల భర్తీ

ఈనెల 26 వరకు దరఖాస్తులకు అవకాశం

మిగతా 2,లో

వర్క్ ఫ్రం పార్క్!

ఇండోర్ వాతావరణంతో అలసటకు గురవుతున్న ప్రొఫెసనల్స్

ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు నిర్ణయం

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కాన్సెప్ట్..

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: వర్క్ ఫ్రం ఆఫీస్.. వర్క్ ఫ్రం హోం.. ఇలా పని చేసే ప్రదేశాలు మారాయి. పని చేసేందుకు అనుకూలమైన






కాంగ్రెస్‌కు తగ్గిన ఆదాయం!

దశాబ్ద కాలంలో కాంగ్రెస్ పార్టీ పొందిన విరాళాల్లో అతి తక్కువ మొత్తం కూడా ఇదే. కాంగ్రెస్ విరాళాలు ఇంత దారుణంగా పడిపోవడానికి ప్రధాన కారణం ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి వచ్చిన నిధులు గణనీయంగా తగ్గడమే. గతంలో ఇదే ట్రస్ట్ నుంచి కాంగ్రెస్కు రూ.216.34 కోట్లు వరకు విరాళాలు వచ్చాయి. కానీ ఈసారి కేవలం 25 కోట్లకు ఆ మొత్తం విరాళం చేరుకుంది.

విరాళాలు ఇచ్చింది వీరే..

కాంగ్రెస్ పార్టీకి లభించిన ప్రధాన విరాళాల్లో స్టార్ సిమెంట్స్ 5 కోట్లు, సజ్జన్ భజన్ కా నాలుగు కోట్లు, ప్రేమ్ కుమార్ భజంక రెండు కోట్లు లభించాయి. కాంగ్రెస్తో పోల్చుకుంటే అధికార బిజెపికి భారీగా



విరాళాలు వచ్చాయి. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బిజెపి ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల ప్రకారం.. ఇలా వచ్చిన విరాళాలు 6000 కోట్ల రూపాయల వరకు బిజెపి కి లభించినట్లు తెలుస్తోంది. అంటే కాంగ్రెస్ పార్టీ సేకరించిన విరాళాల మొత్తానికి దాదాపు 12 రెట్లు. కాంగ్రెస్ పార్టీకి విరాళాలు తగ్గుముఖం పడుతుండడం విశేషం. జాతీయస్థాయిలో కాంగ్రెస్ అధికారానికి దూరమై దాదాపు పుష్కరకాలం దాటుతోంది. వరుసగా పదేళ్లపాటు ఈ దేశాన్ని పాలించింది కాంగ్రెస్. 2004 నుంచి 2014 వరకు ఆ పార్టీ జాతీయ స్థాయిలో అధికారం చేపట్టింది. ఆ సమయంలో భారీగా విరాళాలు ఉండేవి. జాతీయస్థాయిలో అధికారంలో ఉండడమే కాదు.. మెజారిటీ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉండేది. సహజంగానే పారిశ్రామిక వర్గాల వారు రాజకీయ పార్టీలకు విరాళాలు అందిస్తుంటారు. కానీ ఈసారి మాత్రం కాంగ్రెస్కు తగ్గి బిజెపికి భారీగా ఎదుగుదల కనిపించింది.

వందేళ్ల అద్వానీ!



భారతీయ జనతా పార్టీ రూపంలో దేశంలో అధికారంలోకి రావడం వెనుక అటల్ బిహారీ వాజ్పేయి - ఎల్కే అద్వానీ ద్వయం కృషి ఉంది. అయితే ఇందులో తెర వెనుక రాజకీయాల్లో సిద్ధహస్తుడు ఎల్కే అద్వానీ. భారత రాజకీయాల్లో సిద్ధాంత పటిమకు, క్రమశిక్షణతో కూడిన నాయకత్వానికి నిలువెత్తు రూపం. దేశానికి ఉప ప్రధానిగా సేవలు అందించిన ఆయన.. ప్రధాని మాత్రం కాలేకపోయారు. అయితే ప్రస్తుతం వయోభారంతో బాధపడుతున్న ఆయన 100 పుట్టినరోజు జరుపుకోవడం విశేషం.

కరాచీలో జన్మించి..

ఎల్కే అద్వానీ 1927 నవంబరు 8న కరాచీలో జన్మించారు. రాష్ట్ర విభజన తర్వాత భారతదేశానికి వచ్చి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవక్ గా ప్రజా జీవితాన్ని ప్రారంభించారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. 1970లో పార్లమెంటరీ రాజకీయంలోకి అడుగుపెట్టి.. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం జైలు శిక్ష కూడా అనుభవించారు.

బిజెపి వైభవం వెనుక..


భారతీయ జనతా పార్టీ నేటి బలోపేతం వెనుక.. నాటి అద్వానీ కృషి ఉంది. దేశవ్యాప్తంగా బిజెపికి పునాది వేసింది ఆయనే. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం, జాతీయ రాజకీయ ప్రదానస్థితిగా తీర్చిదిద్దడంలో అద్వానీ పాత్ర చారిత్రాత్మకం. 1984 సార్వత్రిక ఎన్నికల్లో కేవలం రెండు స్థానాలకే పరిమితమైన బిజెపిని.. 1989 నాటికి 86 స్థానాలకు.. అటు తరువాత కాలంలో కేంద్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకునే స్థాయికి చేర్చడంలో ఆయన సంస్కారవంతమైన వ్యూహాలు ఉన్నాయి. ముఖ్యంగా 1990లో ఆయన చేపట్టిన రామ్ రథయాత్ర భారతదేశ రాజకీయాలను, హిందుత్వ సిద్ధాంతవ్యాప్తిని మలుపు తిప్పింది. ఇప్పటికీ అదో ఒక మైలురాయి.

దేశ అంతర్గత భద్రత పెంచిన నేత..

వాజ్పేయి ప్రభుత్వంలో డిప్యూటీ ప్రధానమంత్రిగా, హోం శాఖ మంత్రిగా తనదైన ముద్ర చాటుకున్నారు ఎల్కే అద్వానీ. దేశ అంతర్గత భద్రతను పటిష్టం చేయడం, ఉగ్రవాదం పై ఉక్కు పాదం మోపడం, కీలక మౌలిక వసతుల కల్పనలో ఆయన తన మార్కు పరిపాలన ను చూపించారు. విపక్ష నాయకుడిగా పార్లమెంటులో ప్రజా సమస్యలపై స్పందిస్తూ.. అధికారపక్షాన్ని నిలదీసే సైలీతో ప్రజాస్వామ్య నియమాలను కాపాడడంలో మార్గదర్శి గానిలిచ్చారు.

నిరాడంబరత..

ఆరు దశాబ్దాల రాజకీయ జీవితంలో నిరాడంబరత ఆయన సొంతం. పారదర్శకమైన సుదీర్ఘ ప్రజా జీవితాన్ని గడిపిన అద్వానీ భారత ప్రభుత్వం నుంచి పద్మ విభూషణ్, భారతరత్న లాంటి అత్యున్నత పౌర పురస్కారాలను సైతం అందుకున్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని, బిజెపి సిద్ధాంత పునాదులను బలపరిచి.. శతాబ్ది వయస్సులోకి అడుగుపెట్టారు. ఒక్క మాటలో చెప్పాలంటే అద్వానీ రాజకీయ ప్రస్థానం రాబోయే తరాలకు ఒక స్ఫూర్తిదాయకం.



నిరుద్యోగులకు గుడ్ న్యూస్!

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో : ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు గుడ్ న్యూస్. ఏపీపీఎస్సీ మరో అవకాశం కల్పించింది. రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ శాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఏపీ మైన్స్ అండ్ జియాలజీ సర్వీస్, సబ్ సర్వీస్ పరిధిలో మొత్తం 47 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నియామకాల ద్వారా నాలుగు రకాల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో అత్యధికంగా టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. గత కొంతకాలంగా మైన్స్ అండ్ జియాలజీ విభాగంలో చాలా పోస్టులు ఖాళీగా ఉండగా.. తాజాగా ప్రభుత్వం 47 ఖాళీలను భర్తీ చేస్తుండడం విశేషం. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీలను కొంతవరకు పూరించవచ్చు.

టెక్నికల్ పోస్టులే అధికం..

అత్యధికంగా టెక్నికల్ అసిస్టెంట్ 36 పోస్టులకు నోటిఫికేషన్ జారీ కావడం విశేషం. మరోవైపు ల్యాబ్ అసిస్టెంట్ ఒకటి, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్ట్ ఒకటి, రాయల్టీ ఇన్స్పెక్టర్లు 9 పోస్టులను భర్తీ చేయనున్నారు. పోస్టును బట్టి సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలి. ప్రతి ఉద్యోగానికి అవసరమైన విద్యార్హతలు, చదివి ఉండాల్సిన సబ్జెక్టులు వేరువేరుగా ఉండే అవకాశం ఉంది. అందుకే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలనుకుంటున్న పోస్ట్ కు సంబంధించిన పూర్తి అర్హతలను అధికారిక నోటిఫికేషన్లో తప్పనిసరిగా పరిశీలించాలి.


అర్హతలు ఇవే..

18 నుంచి 44 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు మాత్రమే అర్హులు. ఈ ఏడాది జూలై 1 నాటికి 18 సంవత్సరాలు నిండాలి. 44 సంవత్సరాల లోపు వారు అయి ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన రిజర్వేషన్ వర్గాల అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి. ఈ సడలింపులకు సంబంధించిన పూర్తి వివరాలను నోటిఫికేషన్ లో తెలుసుకోవచ్చు. కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగనుంది. సింగిల్ లెవెల్ పరీక్ష ఆధారంగా ఎంపిక ఉంటుంది. నోటిఫికేషన్ లో పేర్కొన్న నిబంధనల ప్రకారం అవసరమైన పోస్టులకు కంప్యూటర్ ప్రొఫెషియన్సీ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ వంటి అదన పరీక్షలు కూడా నిర్వహించే అవకాశం ఉంది.. ఎంపికైన అభ్యర్థులకు పోస్టు బట్టి వేతనం ఉంటుంది. మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టుకు కనిష్ట వేతనం రూ.57,100 నుంచి రూ.1,47,760 వరకు ఉండనుంది. మిగిలిన పోస్టులకు నెలకు రూ.35,570 నుంచి రూ.1,09, 910 వరకు ఉండనుంది. వేతనంతో పాటు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వర్తించే ఇతర ప్రయోజనాలు కూడా దక్కనున్నాయి. ఆసక్తితో పాటు అర్హత ఉన్న అభ్యర్థులు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 26 వరకు అవకాశం ఉంది.

మీ వాహనం ఉందేమో చూసుకోండి!..

హైదరాబాద్ నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏళ్ల తరబడి పడి ఉన్న వాహనాల సమస్య పరిష్కారానికి పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో గుర్తించిన 510 వాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాల యజమానులకు తమ వాహనాలను తిరిగి పొందేందుకు చివరి అవకాశం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. వివిధ కేసుల్లో పట్టుబడటం, సరైన యాజమాన్య పత్రాలు లేకపోవడం, ప్రమాదాలకు గురవడం వంటి కారణాలతో ఎంతోకాలంగా పోలీస్ స్టేషన్లలో మగ్గిపోతున్న ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను ఈ వేలం ప్రక్రియ కోసం గుర్తించారు. ఈ 510 వాహనాలను అంబర్పేటలోని సీఏఆర్ హెడ్క్వార్టర్స్కు తరలించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం ఈ వాహనాలను వేలం వేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

'పట్టభద్రుల' ఎన్నికల్లో జనసేన!



(మొదటి పేజీ తరువాయి)

అయితే అక్కడ తమ అభ్యర్థికి బిజెపి షరతుగా మద్దతు ఇస్తుందని జనసేన నాయకత్వం గట్టిగా భావించింది. కానీ కమలనాథులు కనీస సానుకూలత చూపలేదు. అందుకే జనసేన బిజెపికి కంచుకోటగా భావించి హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్నగర్ స్థానంలోనూ నేరుగా పోటీకి దిగాలని నిర్ణయించింది. ఇది భారతీయ జనతా పార్టీకి ఇబ్బందికరమే.

వ్యూహాత్మక ఎంపిక..

జనసేన వ్యూహాత్మకంగా వరంగల్- ఖమ్మం- నల్గొండ స్థానంలో డాక్టర్ గడల శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని ముందుగానే ఖరారు చేసింది. ఆయనకు హెల్త్ డైరెక్టర్ గా విస్తృత పరిచయాలు ఉన్నాయి.. అందుకే ఆ స్థానాన్ని ఎలాగైనా గెలుచుకుంటామన్న భీమా కనిపిస్తోంది. ఏపీ తరహా లోనే తెలం గాణలోనూ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని జనసే నకు కేటాయించి.. బిజెపి మద్దతు ప్రకట ిస్తే ఉమ్మడిగా విజయం సాధించవచ్చు అని ఆ పార్టీ నేతలు భావించారు. కానీ బిజెపి రాష్ట్ర నాయకత్వం మాత్రం జనసేనను పరిగణలోకి తీసుకోలేదు. ఏకపక్ష వైఖరిని ప్రదర్శిస్తోంది. తమ ప్రతిపాదనలను బిజెపి ఏమాత్రం పట్టించుకోకపోవడం, కనీస చర్చలకు కూడా ప్రాధాన్యం ఇవ్వకపోవడం.. మిత్రపక్షంగా తాము మాత్రం ఎందుకు త్యాగాలు చేయాలన్న భావన జనసేన తెలంగాణ శ్రేణుల్లో తీవ్ర అసహనానికి దారితీసింది.

అభ్యర్థిగా డాక్టర్ న్యూటన్..

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జనసేన తెలంగాణ విభాగం తమ వ్యూహానికి పదును పెట్టింది. పార్టీ తెలంగాణ వ్యవహారాల సమన్వయకర్త రామ్ తాళ్లూరి ఆధ్వర్యంలో హైదరాబాద్- రంగారెడ్డి పట్టభద్రుల స్థానంలో డాక్టర్ న్యూటన్ అభ్యర్థిత్వాన్ని దాదాపు ఖరారు చేసింది. నగర పరిధిలోని విద్యావంతుల్లో బిసి, క్రిస్టియన్, మైనారిటీ ఉద్యోగ వర్గాల ఓట్లు గణనీయంగా ఉన్నందున.. సామాజిక సమీకరణలో భాగంగా డాక్టర్ న్యూటన్ ను బరిలో దించడం ద్వారా ప్రత్యర్థి పార్టీలకు గట్టి పోటీ ఇవ్వాలని జనసేన భావిస్తోంది. ప్రత్యేకించి పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతి ఓటు అత్యంత కీలకం. జనసేన పోటీలోకి రావడం బీజేపీ సంప్రదాయ ఓటు బ్యాంకును గట్టిగా దెబ్బతీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో ఇదే స్థానం నుంచి బరిలో దిగనున్న బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర చీఫ్ రామచంద్రరావుకు ఇది ఇబ్బందికరమే. జనసేన అభ్యర్థి రంగంలోకి దిగడంతో ఆయన గెలుపు పై తప్పకుండా ప్రభావం చూపుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మారిన హనుమంతన్న!

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:

రాజకీయాలు మారాయి. విలువలతో పాటు సిద్ధాంతాలు పక్కకు వెళ్లిపోయాయి. అందుకే రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు కూడా ఉండరు అంటారు. అక్కడ కేవలం ప్రయోజనాలు, సమయానుకూల సంబంధాలే పని చేస్తాయి. తాజాగా తెలంగాణలో ఒక ఘటన దీనిని బలపరుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు తన నివాసంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని.. ప్రజా సంక్షేమ పాలనను విజయవంతంగా కొనసాగించాలని హనుమంతరావు ఆకాంక్షించారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ విషయంలో వీహెచ్ చేసిన వ్యాఖ్యలు సరైనవే. కానీ ఇదే వీహెచ్ గతంలో ఇదే రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలే అధికం.

తొలినాళ్లలో విమర్శలు..

టిడిపి నుంచి కాంగ్రెస్ లోకి ప్రవేశించారు రేవంత్ రెడ్డి. అలా వచ్చిన తొలినాళ్లలో ఆయనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. టిడిపి నుంచి వచ్చిన వారికి పార్టీలో ప్రాధాన్యం ఇస్తున్నారని.. సీనియర్లను తొక్కేస్తున్నారంటూ బహిరంగంగానే సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్ష పదవి ఇచ్చిన సమయంలోనూ.. ఆ తరువాత కూడా వీహెచ్ శైలి ఎప్పుడు నిరసనాత్మకంగానే సాగింది. పార్టీ అంతర్గత సమావేశాల్లోనూ, మీడియా వేదికలపై



రేవంత్ నాయకత్వాన్ని ప్రశ్నించిన సీనియర్లలో ముందు వరుసలో ఉండేవారు వి హనుమంతరావు. అటువంటి హనుమంతరావు ఇప్పుడు అదే రేవంత్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తడం.. జన్మదిన వేడుకలు జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అలా వైఖరిలో మార్పు..

2023 ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది కాంగ్రెస్ పార్టీ. రేవంత్ తన పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకు రాగలిగారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పాలనపై బలమైన పట్టు సాధించారు. దీంతో పూర్తిగా సీన్ మారిపోయింది. రాజకీయాల్లో మారిన గాలిని ముందే పసిగట్టిన వీహెచ్.. తన పాత వైరాన్ని పక్కనపెట్టి రేవంత్ నాయకత్వానికి అనుకూలంగా మారిపోయారు. రేవంత్ సర్కార్ ఆయనను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవితో గౌరవించడంతో ఇద్దరి మధ్య బంధం మరింత పెరిగింది. ఒకప్పుడు తీవ్రంగా వ్యతిరేకించిన నేతకి నేడు సొంత నివాసంలో అట్టహాసంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించే స్థాయికి ఈ సంబంధం రూపాంతరం చెందింది.

వర్క్ ఫ్రం పార్క్!



వాతావరణం సృష్టించారు. అయితే ఇప్పుడు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరో కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టనుంది. ప్రకృతి ఒడిలో పచ్చని చెట్ల నీడన కూర్చుని.. హాయిగా ఆఫీస్ వర్క్ లేదా చదువుకునేలా సైబరాబాద్ పరిధిలోని ఎంపిక చేసిన పార్కుల్లో.. వర్క్ ఫ్రం పార్కు కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఉచిత వైఫై, పవర్ పాయింట్లు, కాఫీ కియోస్క్ లతో కూడిన ఓపెన్ ఎయిర్ వర్క్ స్పేస్ లు త్వరలోనే ఐటి ఉద్యోగులు, విద్యార్థులకు సరికొత్త అనుభూతిని పంచనున్నాయి.

300 పార్కుల ఏర్పాటు..

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగా కొత్తగా అభివృద్ధి చేయనున్న 300 పార్కుల్లో భాగంగా.. ఈ వినూత్న ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. పార్కులను కేవలం ఉదయం సాయంత్రం వేళల్లో వాకింగ్, వ్యాయామాలు, వినోదానికి మాత్రమే పరిమితం చేయకుండా.. ఫ్రీ లాన్సర్లు, రిమోట్ వర్కర్లు, స్టార్టప్ టీం లు, విద్యార్థులకు అనుకూలమైన ఇన్ ఫార్మల్ వర్క్ స్పేస్లు గా మార్చడమే దీని ప్రధాన ఉద్దేశం. డిజిటల్ యుగంలో మారుతున్న పని సంస్కృతికి అనుగుణంగా.. సైబర్ హుడ్ పార్కులను మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

అన్ని రకాల వసతులు..

వర్క్ ఫ్రం పార్క్ కు సంబంధించి ప్రాంగణాల్లో పనిచేయడానికి అవసరమైన కార్పొరేట్ తరహా మౌలిక సదుపాయాలను అధికారులు సమకూర్చనున్నారు. అందులో భాగంగా ల్యాప్ టాప్ లు, ఎలక్ట్రానిక్ పరికరాలు చార్జ్ చేసుకోవడానికి పవర్ ఔట్లెట్లు, సౌకర్యవంతంగా కూర్చోవడానికి వీలుగా ప్రత్యేక బెంచీలు, మెట్ల తరహా సీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. దీంతోపాటు హై స్పీడ్ ఉచిత వైఫై కనెక్టివిటీ, భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు, అలసట తీర్చేందుకు కాఫీ, ఈ స్నాక్స్ కియోస్క్ లు అందుబాటులో ఉంటాయి. పని మధ్యలో చిన్న విరామం తీసుకుని ప్రశాంతంగా అడుగులు వేసేందుకు వాకింగ్ ట్రాక్ లు కూడా అందుబాటులో ఉండనున్నాయి. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి, కూకట్పల్లి జోన్లో తొలి విడతలో స్మార్ట్ పార్కులను అభివృద్ధి చేయనున్నారు. మాధవ హిల్స్ కాలనీలో 1.5 ఎకరాల పార్కులో దాదాపు 700 చదరపు గజాల స్థలాన్ని వర్క్ స్పేస్ కోసం ప్రత్యేకిస్తుండగా.. మసీదు బండ ప్రాంతంలోనూ ఏర్పాట్లు జరుగుతున్నాయి. కూకట్పల్లి జోన్ లోని మాదాపూర్ ప్రాంతంలో వర్క్ పార్కుల కోసం అనువైన స్థలాలను గుర్తించి డిజైన్లను సిద్ధం చేశారు. సిటీలోని వర్కింగ్ ప్రొఫెషనల్ నిరంతరం ఒత్తిడితో కూడిన ఇండోర్ వాతావరణంతో పని చేయడం వల్ల కలిగే అలసటను తగ్గించి.. ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని అందించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. మరి ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

కాంగ్రెస్‌కు అగ్నిపరీక్ష!



(మొదటి పేజీ తరువాయి)

పట్టభద్రుల ఓటుతో తెలంగాణ వ్యాప్తంగా రాజకీయ సమీకరణలే మారనున్నాయి. రేవంత్ పాలనపై గ్రాడ్యుయేట్ల తీర్పు ఎలా ఉండబోతుందన్న చర్చ ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా ఉంది.

లి ఈ ఎన్నికలు భిన్నం..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు అవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన హామీలు.. నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యావంతుల పట్ల అనుసరించిన వైఖరికి ఎన్నికలు ఒక పరీక్షగా నిలవనున్నాయి. సాధారణ ఎన్నికలతో పోలిస్తే భిన్నమైన ఓటింగ్ సరళి ఉండే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. ఓటర్లు ఇచ్చే తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్న ప్రజాభిప్రాయానికి అద్దం పట్టనుంది. అందుకే ఈ ఎంఎల్సీ పోరును రాజకీయ వర్గాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక అప్రకటిత రెఫరండంగా అభివర్ణిస్తున్నాయి. విద్యావంతుల తీర్పు ఆసక్తిగా ఉంటుంది. రాష్ట్ర ప్రజల అభిప్రాయానికి దగ్గరగా ఉంటుంది. సాధారణ రాజకీయ అంశాలతో పాటు ప్రభుత్వ విధానాలు, హామీల అమలు, ఉద్యోగ అవకాశాలు, పాలన పారదర్శకత వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ఓట్లు వేస్తారు. ముఖ్యంగా ఉద్యోగ నోటిఫికేషన్లు, ఖాళీల భర్తీ, నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్మెంట్, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ బకాయిలు వంటి అంశాలు ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వంపై తమకున్న అభిప్రాయాన్ని బ్యాలెట్ ద్వారా వ్యక్తం చేసేందుకు పట్టభద్రులు సిద్ధమవుతున్నారు.

గెలిస్తే తిరుగులేదు..

ఒకవేళ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఆ పార్టీకి భారీ మైలేజ్ రావడం ఖాయం. ముఖ్యంగా విద్యావంతులు, యువతలో ప్రభుత్వం పై సానుకూల కొనసాగుతుందని సంకేతంగా కాంగ్రెస్ నాయకత్వం ఈ ఫలితాలను ప్రచారం చేసుకునే అవకాశం ఉంటుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ రాజకీయ పోరాటాలకు ఈ విజయం అదనపు బలంగా నిలవనుంది. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు కూడా ఈ ఫలితాలతో గట్టి సమాధానం అవుతుంది. అదే ప్రతికూల ఫలితం వస్తే మాత్రం పూర్తిగా రాజకీయ సమీకరణలే మారిపోతాయి తెలంగాణలో. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత అసంతృప్త స్వరాలు బయటకు వస్తాయి. నాయకత్వం మార్పు డిమాండ్ కూడా వస్తుంది. దీనిని విపక్షాలు ఒక అస్త్రంగా మలుచుకుని కాంగ్రెస్ ను బలహీనం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తారు. అందుకే ఇది రేవంత్ సర్కార్ కు ముమ్మాటికి అగ్నిపరీక్ష. దీనిని దాటుకొని వెళ్తే రేవంత్ నాయకత్వం మరింత బలపడుతుంది కూడా. చూడాలి చివరకు ఏం జరుగుతుందో.



ఇక పల్లె పోరు!

నవంబర్ 26న, రెండో దశ నవంబర్ 29న, మూడో దశ డిసెంబర్ 2న పోలింగ్ జరగనుంది. మొదటి దశకు సంబంధించి నవంబర్ 13న, రెండో దశకు 16న, మూడో దశకు 19 నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి. అభ్యర్థుల నామినేషన్లు, ఉపసంహరణలు, ప్రచారం అన్ని దశలవారీగా కొనసాగుతాయి. ఇప్పటివరకు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పై చేయి సాధించగా.. పంచాయితీ ఎన్నికలు ఎవరికి పట్టం కడతాయి అని చర్చ కొనసాగుతోంది.

పార్టీల గుర్తులు లేకుండా..

పంచాయితీ ఎన్నికలు రాజకీయ పార్టీలు, గుర్తులకు అతీతంగా జరుగుతాయి. కానీ రాజకీయ ముద్ర కచ్చితంగా ఉంటుంది. అయితే ఇప్పటికే పూర్తయిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఏకపక్ష విజయం సొంతం చేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనీసం ఉనికి చాటుకోలేకపోయింది. ఆ పార్టీ అధినేత జగన్ సొంత ప్రాంతం రాయలసీమలో కూడా ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. అయితే పంచాయితీ ఎన్నికల్లో బలం పుంజుకోవాలని చూస్తోంది. కానీ ఎట్టి పరిస్థితుల్లో పట్టుకోల్పోకుండా కూటమి గట్టి ప్రయత్నాలు చేయనుంది. పంచాయితీ ఎన్నికలతో గ్రామాల్లో ఒక్కసారిగా రాజకీయ వేడి మొదలు కానుంది.

'టీఆర్ఎస్' కు బలమైన పునాదులు!



(మొదటి పేజీ తరువాయి)

సంపూర్ణ అవగాహనను ప్రజలకు వివరిస్తున్నారు కల్వకుంట్ల కవిత.

మీడియా ప్రచారం లేకపోయినా..

రాజకీయాల్లో ప్రధాన ప్రసార మాధ్యమాల్లో లభించే మైలేజ్ ఆధారంగానే నాయకులు ప్రాబల్యాన్ని అంచనా వేస్తుంటారు. అయితే కవిత విషయంలో ప్రధాన మీడియా పరిమిత ప్రచారం లభిస్తోంది. అయినా సరే గ్రామీణ ప్రాంతాలు, ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాల్లో మాత్రం స్పష్టమైన చర్చ నడుస్తోంది. టీవీ స్క్రీన్ లాక్ అంటే క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య జరిగే ప్రత్యక్ష చర్చే ఏ రాజకీయ నాయకుడికైనా సుదీర్ఘకాలంలో అత్యంత బలమైన మైలేజ్ ను ఇస్తుందనేది ఒక పొలిటికల్ మంత్రం. కవిత చేపడుతున్న అధ్యయన పర్యటనలు, రైతులతో పాటు రైతు కూలీలతో చేస్తున్న ముఖాముఖిలు కింది స్థాయిలో ఓటర్లలో ఒక బలమైన భావనను కలిగిస్తున్నాయి. అయితే ఈ విషయంలో కవిత పక్కా ప్రణాళికతో ఉన్నారు. పార్టీ పునాదులను బలపరుచుకునే ప్లాన్ కనిపిస్తోంది.

కిందిస్థాయి నుంచి పునాదులు..


ఒక ప్రాంతీయ ఉద్యమ నేపథ్యం నుండి వచ్చి.. ఇప్పుడు సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతున్న కవిత తన పార్టీ పునాదులను కిందిస్థాయి నుంచి నిర్మించుకుంటున్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలను నియమించడమే కాకుండా.. సామాజిక సమీకరణలను ప్రాధాన్యమిస్తూ.. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పోరాటమే అజెండాగా పనిచేస్తున్నారు. ప్రభుత్వాల వైఫల్యాలను కేవలం విమర్శించడమే కాకుండా.. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చే ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను కూడా ప్రజల ముందు ఉంచడం ద్వారా తన రాజకీయ పరిణితిని చాటుకుంటున్నారు.

ప్రచారం లేకుండా..

కవిత పార్టీ వ్యవహారాలను చూస్తే ఒకటి స్పష్టంగా కనిపిస్తుంది. హడావుడి ప్రచారం కంటే నిశ్శబ్దంగా క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించుకుంటూ ముందుకు వెళ్లడమే ఆమె వ్యూహంగా అర్థం అవుతుంది. ప్రధానంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న నీటి వివాదాలు, రైతు నష్టపరిహారాలు, స్థానిక సమస్యలపై స్పందిస్తూ కవిత చేస్తున్నాడు భవిష్యత్తు రాజకీయాల కోసం బలమైన స్థావరాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాయని సూచిస్తున్నాయి. ప్రధాన మీడియా గుర్తింపుతో సంబంధం.. ప్రజా సమస్యల ఆధారంగా గ్రౌండ్ లెవెల్ లో నడుస్తున్న ఈ చర్చ రాబోయే రోజుల్లో కవితను ఒక బలమైన ప్రత్యామ్నాయ నాయకురాలుగా నిలబెట్టి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

రామప్ప దేవాలయంను సందర్శించిన ఇంగ్లండ్ దేశస్తులు

వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్, నవంబర్ 09: మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని సోమవారం ఇంగ్లండ్ దేశానికి చెందిన సోపీ సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. . అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు బద్రు, శ్రీకాంత్, అరుణ్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.



నెల 11న సంగారెడ్డి లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

సమావేశానికి హాజరు కానున్న జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 09: ఈ నెల 11న సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు జగ్గారెడ్డి టీం తెలిపింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సంగారెడ్డి చౌరస్తాలోని పి.ఎస్.ఆర్. గార్డెన్స్‌లో ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని టీం జగ్గారెడ్డి విజ్ఞప్తి చేసింది.





వనపర్తి జిల్లా కోటకొండలో 12వ శతాబ్దపు శాసనం గుర్తింపు

కల్యాణి చాళుక్య చక్రవర్తి ఆరవ విక్రమాదిత్యుడి కాలం నాటిదిగా నిర్ధారణ

భూదానాల వివరాలను వెల్లడించిన కొత్త తెలంగాణ చరిత్ర బృందం

తెలుగన్నడ లిపిలో ఉన్న ఈ శాసనాన్ని చదివి విశ్లేషించిన హరగోపాల్

తెలంగాణ చారిత్రక సంపదలో మరో కీలక ఆధారం వెలుగులోకి వచ్చింది. వనపర్తి జిల్లా, కోటకొండలోని ఒక శివాలయంలో సుమారు 900 ఏళ్ల నాటి పురాతన శాసనాన్ని చరిత్రకారులు గుర్తించారు. ఇది కల్యాణి చాళుక్య చక్రవర్తి ఆరవ విక్రమాదిత్యుడి (త్రిభువనమల్ల దేవుడు) కాలం నాటిదని నిర్ధారించారు. ఇప్పటివరకు ఎవరికీ అంతుచిక్కని ఈ శాసనాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధకులు వెలుగులోకి తెచ్చారు.కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు బైరోజు చంద్రశేఖర్, డా. బైరోజు శ్యామ్ సుందర్, హనుమానగరి వేమారెడ్డి, పండ్రప్రగ్గడ రామారావు ఈ శాసనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేశారు. బృందం అధ్యక్షుడు శ్రీరామోజు హరగోపాల్ దీనిని చదివి చారిత్రక వివరాలను విశ్లేషించారు.

శాసనంలో ఏముందంటే?

ఈ శాసనాన్ని క్రీ.శ. 1118 మే 22న వేసినట్లు గుర్తించారు. ఇది 12వ శతాబ్దపు తెలుగన్నడ లిపిలో, కన్నడ భాషలో ఉంది. శాసనం ప్రకారం, కాలాబోలవిరనోలబ మల్లదేశారెడ్డి అనే అధికారి, కదిరాజ అనే పూజారి పాదాలను కడిగి, సింగణగదనకొలను అనే ప్రాంతంలో 3 మత్తరుల తడి భూమిని దానంగా ఇచ్చినట్లు స్పష్టంగా ఉంది. శాసన స్తంభంపై 'త్రిభువనమల్ల దేవ' అనే పేరు ఉండటంతో ఇది విక్రమాదిత్యుడి కాలం నాటిదని ధ్రువీకరించారు.శిలాఫలకం మరోవైపు 'రామేశ్వర పండిత', 'సూర్యగ్రహణం' అనే పదాలు ఉన్నప్పటికీ, ఆ భాగం కొంత శిథిలమైంది. శ్రీ నాయక అనే మరో అధికారి కూడా భూదానం చేసినట్లు ఇందులో రాశారు. శాసనం ఉన్న స్తంభం మధ్యలో విరిగిపోయి ఉంది. ఇదే ఆలయంలో కాకతీయ శైలిలో ఉన్న చదునైన పానవట్టం (శివలింగం కింది భాగం)తో కూడిన శివలింగం, చాళుక్యుల శైలి నంది, గణపతి విగ్రహాలు, 16వ శతాబ్దానికి చెందిన భక్త ఆంజనేయ విగ్రహం ఉండటం విశేషం. ఈ శాసనం తెలంగాణ ప్రాంతంలో కల్యాణి చాళుక్యుల పాలన, వారి కాలం నాటి భూదానాల సంప్రదాయాలకు బలమైన చారిత్రక సాక్ష్యంగా నిలుస్తుందని పరిశోధకులు తెలిపారు.

దీపావళి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



కూకట్‌పల్లి, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గ మూసా పేట సర్కిల్ పరిధిలోని దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావును మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పండుగ సంతోషాలు ప్రతి ఇంటా వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు. దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, కుటుంబాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్క రవీందర్, హరినాథ్, తుకారాం, కృష్ణ, జైరాజ్, నరేష్, అర్జున్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 మంగళవారం 10-11-2026



ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి

శాలువాతో ఘన సన్మానం.. మిఠాయిలు అందజేసి పండుగ శుభాకాంక్షలు

కూకట్ పల్లి, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్): శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికెపూడి గాంధీని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ చీకటిని తొలగించి వెలుగులు నింపే పర్వదినమని, అదేవిధంగా ప్రతి ఒక్కరి హృదయంలో ఆనందం, ఆశ, సంతోషం అనే వెలుగులు నిండాలని అన్నారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, సమాజంలో సోదరభావం, ఐక్యత, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు పి. రాజేంద్ర పటేల్, సంజీవరెడ్డి, చందు సాగర్, ప్రవీణ్ సాగర్, మల్లయ్య, నాని తదితరులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అభిమానులు, వివేకానంద నగర్ డివిజన్ ప్రజలు, మిత్రులు, బంధువులు, పాత్రికేయ సోదరులు, కాలనీవాసులు, అసోసియేషన్ కమిటీ సభ్యులందరికీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ప్రత్యేకంగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

కేంద్ర సంస్థల కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.42 వేలు ఇవ్వాలి

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

నవంబర్ 10న హైదరాబాద్‌లో కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా

సిఐటియు జిల్లా అధ్యక్షుడు అతిమేల మాణిక్




సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 09: కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.42 వేలకు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అతిమేల మాణిక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం నవంబర్ 10న హైదరాబాద్‌లోని కేంద్ర కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య ప్రజలు, కార్మికులపై భారాలు మోపుతోందని, మరోవైపు కనీస వేతనాలను మాత్రం పెంచడం లేదని విమర్శించారు. సంగారెడ్డి జిల్లాలో బీడీఎల్, డీహెచ్ఎల్, ఓడీఎఫ్, ఐఐటీ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో వందలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికులకు చట్టపరంగా కల్పించాల్సిన సౌకర్యాలు సైతం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు, నాలుగు నెలలకోసారి ఉద్యోగంలో బ్రేక్ ఇస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్ష చూపుతూ చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. కనీస వేతనం రూ.42 వేలకు పెంచడంతో పాటు సమాన పనికి సమాన వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, ఈఎల్స్, వేతనంతో కూడిన సెలవులు, పే స్లిప్పులు, యూనిఫాం, షూ, గుర్తింపు కార్డులు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం నవంబర్ 10న హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాదగిరి, శంకర్ కుమార్, రాంచందర్, రవి, రాములు, శ్యామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్య పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

కూకట్ పల్లి, నవంబర్ 08 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని ఎల్లమ్మబండ పరిధి పీజేఆర్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పీజేఆర్ నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో జరిగిన ఈ వేడుకలకు స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా, సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజలకు మరింతకాలం సేవలందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల ఆదరాభిమానా లతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల మధ్య, అభిమానుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. యువకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడంతో ప్రాంగణమంతా సందడిగా మారింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్థానిక ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పట్వారీ శశిధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సందర్భంగా ప్రతి ఒక్కరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ప్రజల మధ్య ఆనందోత్సాహాల నడుమ ఘనంగా ముగిశాయి.



బాలాజీనగర్‌లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కటింగ్‌తో పాటు అన్నసమారాధన నిర్వహణ

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ పర్యవేక్షణలో బాలాజీనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాధు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేసి కేక్ కటింగ్‌తో పాటు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, తెలంగాణ ప్రభుత్వ ముఖ్య విప్ పట్నం మహేందర్ రెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన శాసనసభ అభ్యర్థి బి. సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థి విట్టల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కోటి రెడ్డి, తూము వినయ్, మనోజ్ కుమార్, చును పాషా, గంధం రాజు, ధర్మారావు, అబ్దుల్ బాకీ, ప్రవీణ్, సుంకన్న, అశోక్ ముదిరాజ్, గోవింద్ గౌడ్, కృష్ణా రాజ్‌పుత్, జహంగీర్, అక్బర్, జుబేర్, తబ్రేజ్, కళ్యాణ్, స్వరూప గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని ముఖ్య మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధనలో పాల్గొని వేడుకలను సందడిగా జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తల సమిష్టి భాగస్వామ్యంతో బాలాజీనగర్‌లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా ముగిశాయి.


చిన్నారుల చిరునవ్వుల్లోనే నిజమైన ఆనందం, వారి సేవలోనే జీవితానికి సార్థకత

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలతో పాటు దీపావళి వేడుకల్లో పాల్గొన్న పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జన్మదినాన్నిపురస్కరించుకొని బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో కైతలపూర్ లోని చీర్స్ ఫౌండేషన్‌లోని చిన్నారుల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందోత్సాహాల మధ్య రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం చిన్నారులతో కలిసి టపాసులు కాల్చి దీపావళి వేడుకల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తున్నపేదల నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు.



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి ని దేవుడు చల్లగా చూడాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా వారి నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, బచ్చు మల్లి, కుమార్ యాదవ్, మణికంఠ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





మాగ్నెటిక్ థెరపీపై పలిమెలలో అవగాహన కార్యక్రమం!

ఆరోగ్య ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు వివరణ..

శాస్త్రీయ ఆధారాలు, వైద్యుల సూచనలే ప్రామాణికం

పలిమెల, నవంబర్ 9 (క్రైమ్ మిర్రర్): ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో అనేక రకాల ఆరోగ్య సమస్యలు ప్రజలను వేధిస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఆరోగ్య విధానాలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. ఈ క్రమంలో మాగ్నెటిక్ థెరపీ (అయస్కాంత చికిత్స)పై అవగాహన కల్పించే కార్యక్రమం పలిమెల మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయోమాగ్నెటిక్ ఉత్పత్తులు, వాటి వినియోగ విధానం, సంస్థ కార్యకలాపాలు, డైరెక్ట్ సెల్లింగ్ విధానం తదితర అంశాలపై వివరించారు. ముంబై కేంద్రంగా e-Biotorium సంస్థ కార్యకలాపాలు e-Biotorium Network Private Limited సంస్థ ప్రధాన కార్యాలయం మహారాష్ట్రలోని ముంబై నగరంలోని దాదర్ ప్రాంతంలో ఉన్నట్లు సంస్థ సమాచారం వెల్లడిస్తోంది. ఈ సంస్థను సైంటిస్ట్ డాక్టర్ సాగర్ కుమార్ జోషి ఫౌండర్ అండ్ చైర్మన్‌గా స్థాపించినట్లు సంస్థ పరిచయంలో పేర్కొంటున్నారు. బయోమాగ్నెటిక్ ఉత్పత్తుల అభివృద్ధి, ప్రచారం, విక్రయాలను డైరెక్ట్ సెల్లింగ్ విధానంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ తెలిపింది.



నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది

అనారోగ్యానికి గురైన నాయకులను పరామర్శించిన బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్) : అనారోగ్యానికి గురైన పార్టీ నాయకులను టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం పరామర్శించారు. పార్టీ సీనియర్ నాయకులు పొడుగు అప్పారావు, సాయిబాబా చౌదరి ఇటీవల హృద్రోగానికి గురై చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న రమేష్ వారి స్వగృహానికి వెళ్లి నాయకులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుందని వారి కష్టసష్టాల్లో పాలుపంచుకుంటుందన్నారు. ఇరువురు నాయకులు త్వరగా కోలుకుని వారు తిరిగి రోజు వారి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు , కొప్పిశెట్టి దినేష్, అరవింద్ రెడ్డి, శ్రీనివాస్ బాబు, నాగార్జున ,రాజేష్ శంకర్ గౌడ్, చావా శ్రీనివాస్, ప్రవీణ్ , శివ చౌదరి , రామారావు, సురేష్, రవి ,బచ్చుమల్లి , బాబ్జీ , మనిగౌడ్ , నవాజ్ ,సంధ్య, రజిని తదితరులు పాల్గొన్నారు.





క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 10-11-2026
5

పశుసంపద పెంపునకు ప్రాధాన్యత ఇవ్వాలి: రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి

ఎల్‌నినో ప్రకృతి వైపరీత్యం.. సమష్టిగా ఎదుర్కోవాలి

సింగూరు జలాలు మెదక్ జిల్లా ప్రజల అవసరాలకే వినియోగించాలి

పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి







నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 09: పశు సంపదను పెంపొందించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ మార్గాలు కల్పించాలని, ఎల్‌నినో ప్రభావాన్ని అందరూ సమష్టిగా ఎదుర్కోవాలని కార్మిక, గనులు, భూగర్భ శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. సింగూరు జలాలను మెదక్ జిల్లా ప్రజల తాగునీటి అవసరాలకే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం నర్సాపూర్ మండలం రామచంద్రాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య చికిత్స, అవగాహన కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువులు, గొర్రెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. జిల్లాలో పశువులు, గొర్రెలు, మేకలకు అందుతున్న వైద్య సేవలపై పశువైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గొర్రెల కాపరులు మంత్రికి గొర్రెను బహూకరించారు. ఈ సందర్భంగా

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. జిల్లాలో పశుసంపదను పెంచి రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ ద్వారా అదనపు ఆదాయం పొందాలని సూచించారు. ఎల్‌నినో ఒక ప్రకృతి వైపరీత్యమని, దాని ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయకపోతే పంట నష్టాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, భవిష్యత్తులో తాగునీటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల బోర్‌వెల్స్ ఉన్నాయని, అక్టోబర్ నెలలో 20 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగిందని వివరించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రిని కలిసి రాష్ట్రానికి సహాయం కోరుతామని తెలిపారు. గతంలో తన తండ్రి కాకా వెంకటస్వామి సాగునీటి కోసం ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పశుసంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపద పెంపునకు, గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం తక్కువగా ఉందని, కేంద్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తోందని పేర్కొన్నారు. సింగూరు జలాలను మెదక్ జిల్లా ప్రజల అవసరాలకే వినియోగించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరానికి ఎల్లంపల్లి, గోదావరి, నాగార్జునసాగర్, హిమాయత్‌సాగర్ వంటి నీటి వనరుల నుంచి తాగునీరు పొందే అవకాశాలు ఉన్నాయని, మెదక్ జిల్లాకు మాత్రం సింగూరు ఒక్కటే ప్రధాన నీటి వనరుగా ఉందని తెలిపారు. జిల్లా ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పశుసంపద పెంపుతో పాటు పాల ఉత్పత్తులను కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువులకు బీమా సౌకర్యం కల్పించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. పశు సంవర్ధక శాఖలో సిబ్బంది కొరతను పరిష్కరించాలని, సింగూరు నీటిని పరిశ్రమలకు కాకుండా జిల్లా ప్రజల అవసరాలకు వినియోగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగిస్తూ సంరక్షించాలని సూచించారు. జిల్లాలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, సర్పంచ్ గీతా నరేందర్, నర్సాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఆదిత్య వర్మ, ఉప సర్పంచ్ నవీన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఓల్డ్ ఎంఐజి బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే గాంధీ

ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు బాధితుల వినతిపత్రం



పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 07: సుమారు 40 ఏళ్లుగా ఓల్డ్ ఎం.ఐ.జి. ప్రాంతంలో నివాసం ఉంటూ రైల్వే విస్తరణ పనుల కారణంగా గుడిసెలు కోల్పోతున్న పేద కుటుంబాలకు అండగా ఉంటామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ హామీ ఇచ్చారు. అర్హులైన బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు కేటాయించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ మేరకు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఓల్డ్ ఎం.ఐ.జి. బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందజేశాయి. దాదాపు నాలుగు దశాబ్దాలుగా అక్కడే నివాసం ఉంటున్న పేద కుటుంబాలు రైల్వే విస్తరణ పనుల వల్ల గుడిసెలు కోల్పోయి నిరాశ్రయులయ్యే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థికంగా వెనుకబడిన బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాస సౌకర్యం కల్పించాలని, ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధితుల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే గాంధీ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులైన బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో తగిన చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

యరగండ్లపల్లిలో పేదల ఇళ్లలో దీపావళి వెలుగులు

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, నిర్వహించిన ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా సొంతింటి కల కోసం ఎదురుచూస్తూ, ఎన్నో కష్టాలను అనుభవించిన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లతో ఆ కల సాకారమైంది. చీకట్లను చీల్చుకుంటూ వెలుగులు విరజిమ్మే దీపావళి పండుగ రోజున, పేద కుటుంబాల జీవితాల్లో సొంతింటి వెలుగులు నిండడం ప్రత్యేక ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన ఐతగోని సరస్వతి-లాలయ్య, నిమ్మరసు భాగ్యమ్మ-రమేష్, నారోజు రామాచారి కుటుంబాలతో కలిసి నూతన గృహప్రవేశాలు నిర్వహించారు. అనంతరం కొత్త ఇళ్లలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి, దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. లబ్ధిదారులతో కలిసి నాయకులు సెల్ఫీలు దిగారు. నూతన గృహాల్లో విరిసిన చిరునవ్వులు, ఆడబిడ్డల ఆప్యాయతలు, కుటుంబ సభ్యుల కళ్లలో కనిపించిన ఆనందం, ఆనందభాష్పాలు ఈ వేడుకలను మరపురాని జ్ఞాపకంగా నిలిపాయి. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా తమ సొంతింటి కలను సాకారం చేసిన, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో భాగస్వాములు కావడం గొప్ప అదృష్టమని, ఆత్మసంతృప్తిని కలిగించే విషయమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పేదల ఇళ్లలో నిజమైన పండుగ జరగడమే ప్రజా పాలనకు అసలైన అర్థమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







మాదాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్‌లో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఓరిగంటి ఫ్యామిలీస్ (నీలేష్)ఆధ్వర్యంలో పోచమ్మ, మహంకాళి దేవాలయం, మల్లన్న దేవాలయం నుండి మాదాపూర్ ఊర గుడిని దర్శించుకొని, అయ్యప్ప సొసైటీలో స్టేజ్ దగ్గర దున్నపోతు సన్నాసులో పాల్గొని తప్పకుండా విజయం సాధిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సదర్ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని వారు తెలిపారు.

ప్రైవేట్ చిట్టీల పేరుతో రూ.55.33 లక్షల మోసం..

ముగ్గురుని అరెస్ట్ చేసిన కొత్తగూడెం పోలీస్



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 10: ప్రైవేట్ చిట్టీల పేరుతో ప్రజల నుంచి రూ. 55.33 లక్షలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కొత్తగూడెం పట్టణంలోని న్యూ గొల్లగూడెంకు చెందిన కట్టుల సరోజ (62), కట్టుల చంద్రకళ (37), కట్టుల కుమార్ (40) కలిసి మొత్తం 11 ప్రైవేట్ చిట్టీలు నిర్వహిస్తూ ఖాతాదారుల నుంచి రూ. 55,33,745 వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. చిట్టీల ద్వారా వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించకుండా ఖాతాదారులను మోసం చేసినట్లు గుర్తించారు. ఈ ఘటనపై కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 188/2026 కింద కేసు నమోదు కాగా, నమ్మదగిన సమాచారం మేరకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ముగ్గురు నిందితులను త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద చిట్టీల లావాదేవీల వివరాలు నమోదు చేసిన ఐదు బుక్స్‌ను స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసిన ముగ్గురిని న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. ప్రజలు అధిక లాభాలు వస్తాయనే ఆశతో అనధికారిక ప్రైవేట్ చిట్టీలలో చేరి తమ కష్టార్జితాన్ని కోల్పోవద్దని డీఎస్పీ సూచించారు. చిట్టీలలో చేరే ముందు నిర్వాహకుల చట్టబద్ధత, అనుమతులను పరిశీలించాలని, సరైన రసీదులు, రికార్డులు లేకుండా నగదు చెల్లించవద్దని విజ్ఞప్తి చేశారు. చట్టవిరుద్ధంగా చిట్టీలు నిర్వహిస్తూ ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. ప్రజలను ఆర్థిక మోసాల నుంచి రక్షించేందుకు నిరంతరం నిఘా కొనసాగించాలని అధికారులకు సూచించారు.

మందమర్రిలో కిరాణా షాప్ ముసుగులో అక్రమ మద్యం విక్రయాలు

సుమారు రూ.38,860 విలువైన మద్యం బాటిళ్లు సీజ్

మందమర్రి టౌన్ నవంబర్ 09 క్రైమ్ మిర్రర్: మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మార్కెట్ ఏరియాలో కిరాణా షాప్ ముసుగులో అక్రమంగా మద్యం నిల్వ ఉంచి, అధిక ధరలకు విక్రయిస్తున్న మహిళను మందమర్రి ఎస్సై నరేష్ తన సిబ్బందితో సోమవారం అదుపులోనికి తీసుకున్నారు.ఎస్సై మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు మార్కెట్ ఏరియాలోని ఓ కిరాణా షాపుపై దాడి నిర్వహించామని ఈ తనిఖీల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన భారీ మొత్తంలో మద్యం, బీర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని అన్నారు. మందమర్రికి చెందిన కొనగంటి రమ అలియాస్ రాములమ్మ (61), భర్త లేట్ సురేష్‌గా నిందితురాలిని గుర్తించామని తెలిపారు.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మద్యం దుకాణాల నుంచి వైన్స్, బీర్లు కొనుగోలు చేసి తన కిరాణా షాపులో నిల్వ ఉంచి, చుట్టుపక్కల వారికి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వారు తెలిపారు.అనంతరం నిందితురాలి షాపులోని ఓ గదిలో నిల్వ ఉంచిన మద్యాన్ని పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామని అన్నారు.ఈ దాడిలో మొత్తం 74.450 లీటర్ల మద్యం, సుమారు రూ.38,860 విలువైన మద్యం బాటిళ్లను సీజ్ చేశామని నిందితురాలిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయించినా, బెల్ట్ షాపులు నిర్వహించినా, మద్యం నిల్వ ఉంచినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



అడుగడుగునా ప్రమాద ఘటికలే.. మహాప్రభో!

కచలాపురం -- పలివెల రోడ్డు అధ్వానం

గుంతలమయమైన రహదారి..
ప్రయాణమంటేనే ప్రజలకు ప్రాణసంకటం!

ప్రమాదాలు జరుగుతాయని తెలిసినా పట్టించుకోరా..?

అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు బలికావాలా..?





ప్రమాదమని తెలిసి అధికారులు పట్టించుకోరా ..?

మునుగోడు క్రైమ్ మిర్రర్ :: మునుగోడు నుంచి పలివెల, ఇప్పర్తి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమై అత్యంత ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా కచలాపురం నుంచి పలివెల గ్రామం వరకు రహదారి పూర్తిగా దెబ్బతిని వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రహదారిపై అడుగడుగునా ఏర్పడిన భారీ గుంతలతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాల ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది.

ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని తెలిసినా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందిస్తారా? ముందుగానే చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి. కాచలాపురం నుంచి పలివెల గ్రామం వరకు దెబ్బతిన్న రహదారిని వెంటనే పరిశీలించి, అత్యవసర మరమ్మతులు చేపట్టాలి. శాశ్వత పరిష్కారం దిశగా రహదారి పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.ప్రజల ప్రాణాలు పోయాక స్పందించడం కాదు.. ప్రమాదం జరగకముందే మేల్కొనండి!.ఇప్పటికైనా సంబంధిత గ్రామాల ప్రజాప్రతినిధులు, పాలకులు, అధికారులు కళ్లు తెరిచి ప్రజల కష్టాలను తీర్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు..

ఘనంగా ఆర్టీఐ సాధన కమిటీ ద్వితీయ వార్షికోత్సవం

ప్రజల హక్కుల పరిరక్షణ, సమాచార చట్టంపై అవగాహనే లక్ష్యం

మంచిర్యాల నవంబర్ 9 (క్రైమ్ మిర్రర్) : సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రెండో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంచిర్యాల జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కమిటీ జాతీయ కార్యదర్శి తోట శ్రీనివాస్, జాతీయ సహాయ కార్యదర్శులు వంగల వివేకానంద్, మర్మా నవీన్ కుమార్ గౌడ్, రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకాష్ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి తోట శ్రీనివాస్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు రాజ్యాంగం కల్పించిన శక్తివంతమైన హక్కు అని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే పరిపాలనా వ్యవహారాలపై సమాచారాన్ని తెలుసుకునేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులపై అవగాహన పెంచుకొని సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.జాతీయ సహాయ కార్యదర్శి మర్మా నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతోపాటు అవినీతిని ప్రశ్నించేందుకు సమాచార హక్కు చట్టం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గాలను ఉపయోగించుకోవాలని సూచించారు. కమిటీని మరింత బలోపేతం చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు.జిల్లా ఇన్‌చార్జి వంగ



రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలవడం, వారి సమస్యల పరిష్కారానికి చట్టబద్ధంగా కృషి చేయడమే కమిటీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పదవులు, హోదాల కంటే ప్రజాసేవకే ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులకు సూచించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కమిటీని మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు.రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకాష్ పటేల్ కమిటీ ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, కమిటీ సభ్యులు కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ

శిక్షణ దశ నుంచే ఒత్తిడిని ఎదుర్కొనే మానసిక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యం

తెలంగాణ పోలీస్ అకాడమీలో మెంటల్ హెల్త్ కాన్‌క్లేవ్





గండిపేట(క్రైమ్ మిర్రర్): విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న పని ఒత్తిడి, మానసిక ఆందోళనలు, వ్యక్తిగత, కుటుంబ సమస్యలను గుర్తించి వారి మానసిక ఆరోగ్య పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించడంపై తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ)లో ఆదివారం మెంటల్ హెల్త్ కాన్‌క్లేవ్ నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్, డీజీపీ అభిలాష బిస్త్, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అడిషనల్ డీజీపీ (ట్రైనింగ్) అఖున్ సబర్వాల్, ఐపీఎస్, డీఐజీ బెటాలియన్స్ మురళీకృష్ణ, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు డి. మురళీధర్, జి. కవిత, కె.ఆర్.కె. ప్రసాద్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మానసిక ఆరోగ్యంపై నిపుణులు పలు కీలక సూచనలు చేశారు. ఆశా హాస్పిటల్, బంజారాహిల్స్‌కు చెందిన సీనియర్ సైకియాట్రిస్ట్ డాక్టర్ చైతన్య దీపక్, హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, ఐఎంహెచ్ సైకియాట్రీ విభాగాధిపతి డాక్టర్ సుధారాణి, హైదరాబాద్ సైకియాట్రిక్ సొసైటీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ దేవిక, క్లినికల్ సైకాలజిస్ట్ బి. అనుప్రియ, అకాడమీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి తమ నిపుణుల అభిప్రాయాలను వెల్లడించారు. పోలీస్ సిబ్బందిలో తీవ్రమైన మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, నిపుణుల ద్వారా తక్షణ వైద్య పరీక్షలు, కౌన్సెలింగ్, అవసరమైన చికిత్స అందించే విధానాన్ని రూపొందించాలని సమావేశంలో ప్రతిపాదించారు. స్వల్ప, మధ్యస్థ స్థాయి మానసిక సమస్యలను ఎదుర్కొంటున్న వారికి దశలవారీగా కౌన్సెలింగ్, మానసిక సహాయక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కొత్తగా పోలీస్ శాఖలో చేరే సిబ్బందికి ఇండక్షన్ శిక్షణ దశ నుంచే మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ నియంత్రణ, మానసిక దృఢత్వంపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే విధుల్లో ఉన్న సిబ్బందికి నిర్వహించే ఇన్‌సర్వీస్ శిక్షణలోనూ ఈ అంశాలను నిరంతర కార్యక్రమాలుగా చేర్చాలని ప్రతిపాదించారు. కుటుంబ, వృత్తి జీవితాల మధ్య సమతుల్యత పాటించే అంశంపైనా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది మానసిక ఆరోగ్య పరిరక్షణలో పైస్థాయి అధికారుల పాత్ర కీలకమని నిపుణులు అభిప్రాయపడ్డారు. తమ కింద పనిచేసే సిబ్బంది సమస్యలను అధికారులు సానుభూతితో అర్థం చేసుకుని, వారికి అవసరమైన మానసిక, వృత్తిపరమైన సహకారం అందించే సానుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. సిబ్బంది వ్యక్తిగత, కుటుంబ సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుని తగిన కౌన్సెలింగ్, సహాయక వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. కాన్‌క్లేవ్‌లో జరిగిన చర్చలు, నిపుణుల సూచనల ఆధారంగా తెలంగాణ పోలీస్ శాఖలోని అన్ని స్థాయిల సిబ్బందికి ఉపయోగపడేలా సమగ్ర మానసిక ఆరోగ్య పార్యప్రణాళిక (మెంటల్ హెల్త్ కరిక్యులమ్) రూపొందించేందుకు ఆచరణాత్మక సూచనలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. పోలీసుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యాచరణ ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు.

ఏదులాపురం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ హుస్సేన్ కు ఘన సన్మానం

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో : ఏదులాపురం మున్సిపాలిటీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ షేక్ హుస్సేన్ ని ఏదులాపురం మున్సిపాలిటీ రెండవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ మైనార్టీల సమస్యల పరిష్కారానికై మంత్రి పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం తమ వంతు బాధ్యతగా వారి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ పెద్దలు షేక్ నజీరుద్దీన్ కాంగ్రెస్ పార్టీ ఎదులాపురం మున్సిపాలిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్ పాషా కరుణగిరి రెండో వార్డు సెక్రటరీ యాకూబ్ పాషా మజీద్ సదర్ గని నాయబ్ సదర్ సోందుమియా ఖాన్ సాబ్ రఫీ జావిద్ సందాని షేక్ అఫ్జల్ షేక్ వలి సాబ్ తదితరులు పాల్గొన్నారు.



విధి నిర్వహణలో కార్మికులకు విద్యుత్ షాక్

ఇద్దరు మున్సిపల్ కార్మికులకు తీవ్ర గాయాలు.. భద్రతా లోపాలపై బీఆర్ఎస్ ఆగ్రహం

బాధితులకు వైద్యం, బీమా, పరిహారం అందించాలని డిప్యూటీ కమిషనర్‌కు వినతి

గండిపేట(క్రైమ్ మిర్రర్): విధి నిర్వహణలో తగిన వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ) లేకుండా పనిచేస్తూ ఇద్దరు మున్సిపల్ కార్మికులు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన ఘటన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కలకలం రేపింది. నార్సింగి సర్కిల్-45 పరిధిలోని వార్డు 128 నెక్నాంపూర్ ఫ్రెండ్స్ కాలనీలో మెడ్‌ప్లస్ సమీపంలో ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుడు ప్రవీణ్, మణికొండ బస్‌స్టాప్ వద్ద విద్యుత్ నిర్వహణ కార్మికుడు రాజు విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదాలు జరిగినట్లు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కార్మికులకు కనీస భద్రతా పరికరాలు అందించకుండా విధులు నిర్వహింపజేయడం తీవ్ర నిర్లక్ష్యమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై, కాంట్రాక్టు సంస్థలపై ఉందని స్పష్టం చేశారు. ఈ ఘటనలపై బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించి పలు డిమాండ్లు చేశారు. విద్యుత్ షాక్‌కు గురై గాయపడిన ప్రవీణ్, రాజులకు తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందించాలని, వారికి వర్తించే బీమా ప్రయోజనాలతో పాటు చట్టబద్ధమైన పరిహారం మంజూరు చేయాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్టు నిబంధనల ప్రకారం సంబంధిత మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, విద్యుత్ భద్రతా అధికారులతో తక్షణమే సంయుక్త విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలకు దారితీసిన భద్రతా లోపాలు, అధికారుల పర్యవేక్షణ వైఫల్యాలను గుర్తించి, బాధ్యులైన వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పారిశుద్ధ్య, విద్యుత్ నిర్వహణ సిబ్బందికి అవసరమైన రక్షణ పరికరాలు అందించడంతో పాటు, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.

యాదవుల ఐక్యతకు ప్రతీక సదర్ వేడుకలు

ప్రేమావతిపేట, శివరాంపల్లి, కోకాపేట్‌లో ఘనంగా నిర్వహణ

ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ నేత తోకల శ్రీనివాస్ రెడ్డి



గండిపేట(క్రైమ్ మిర్రర్): యాదవ సోదరుల ఐక్యత, ఆత్మగౌరవం, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సదర్ వేడుకలు రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రేమావతిపేట, శివరాంపల్లి, కోకాపేట్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. యాదవ సోదరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సదర్ వేడుకల్లో పాల్గొని యాదవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సదర్ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ వేడుకలు యాదవుల ఐక్యతను, సామాజిక సమైక్యతను, ఆత్మగౌరవాన్ని చాటిచెబుతాయని అన్నారు. సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు వాటి గొప్పతనాన్ని పరిచయం చేయడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సదర్ వేడుకలు ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, యాదవ సంఘం ప్రతినిధులు, యాదవ సోదరులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

8 | మంగళవారం | 10-11-2026



మున్సిపల్ కార్మికులకు పండుగ సెలవులు అమలు చేయాలి

కింది స్థాయి అధికారుల నిర్లక్ష్యంపై యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆగ్రహం

గండిపేట(క్రైమ్ మిర్రర్): మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన పండుగ సెలవులను అమలు చేయకపోవడం అన్యాయమని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. కార్మికులకు ప్రకటించిన సెలవులు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు ఏడాదికి 15 క్యాజువల్ సెలవులు, 8 జాతీయ పండుగ సెలవులు అమలు చేస్తామని 2026 జూన్ 19న కమిషనర్ జారీ చేసిన సర్క్యులర్‌లో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు వాటిని అమలు చేయడం లేదని తెలిపారు. కమిషనర్ జారీ చేసిన ఆదేశాలు కింది స్థాయి వరకు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అలాగే జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనమైన ప్రాంతాల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కూడా సమాన వేతనాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్లు, వాటర్‌మెన్లు, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు జీహెచ్ఎంసీ వేతనాలు వర్తింపజేయాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు జైపాల్ రెడ్డి తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు పెంచిన విధంగానే ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను కూడా పెంచి, వారికి జీహెచ్ఎంసీ వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం యాదగిరి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటి కాలువ ముసుగులో మురుగు నీటి పారుదలా?

పాందేన్‌వాగు నాలాలోకి మురుగు నీరు కలపడంపై అభ్యంతరం

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ప్రజావాణిలో పరిరక్షణ సమితి ఫిర్యాదు

ప్రతిపాదిత పైప్‌లైన్ పనులను నిలిపివేసి స్వతంత్రంగా పరిశీలించాలని డిమాండ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): మణికొండ జాగీర్ పరిధిలోని పాందేన్‌వాగు నాలా పరిరక్షణ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. వర్షపు నీటి కాలువ పేరుతో మురుగునీటి పారుదలను పాందేన్‌వాగు నాలాలోకి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పాందేన్‌వాగు పరిరక్షణ సమితి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ప్రజావాణిలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేసింది. సమితి ప్రతినిధుల వివరాల ప్రకారం.. యాంబియన్స్ కోర్ట్‌యార్డ్ నుంచి పాందేన్‌వాగు నాలా వరకు వర్షపు నీటి కాలువ నిర్మాణం పేరుతో వెడల్పాటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని సీఎంసీ ప్రతిపాదించింది. అయితే ఈ పైప్‌లైన్ అసలు ఉద్దేశం, దాని డిజైన్, భవిష్యత్తులో పర్యావరణంపై పడే ప్రభావాలపై సమితి తీవ్ర సందేహాలు వ్యక్తం చేస్తోంది. వర్షపు నీటి పారుదల పేరుతో భూగర్భ మురుగునీటి ప్రవాహాన్ని మళ్లించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో గోల్డెన్ టెంపుల్, లక్ష్మీనగర్ కాలనీ, అంజలి గార్డెన్స్, అల్మాపూర్ టౌన్‌షిప్‌లోని రోడ్ నంబర్ 30 వద్ద కూడా వర్షపు నీటి కాలువల పేరుతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు సమితి ఆరోపించింది. గత ఫిర్యాదులపై సమగ్రంగా స్పందించి బాధ్యతను నిర్ధారించాల్సిన అధికార యంత్రాంగం, తాజాగా మరో వివాదాస్పద ప్రతిపాదనతో ముందుకు రావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రతిపాదిత పైప్‌లైన్ పనుల ఉద్దేశం, నిర్మాణ నమూనా, సాంకేతిక అనుమతులు, పర్యావరణ ప్రభావాలను స్వతంత్ర నిపుణుల బృందంతో సమగ్రంగా పరిశీలించాలని పాందేన్‌వాగు పరిరక్షణ సమితి కోరింది. ఈ పరిశీలన పూర్తయ్యే వరకు పైప్‌లైన్ పనులను నిలిపివేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేసింది. అదే సమయంలో పంచవటి కాలనీ నుంచి శ్రీరామ్‌నగర్ కాలనీ వరకు ప్రతిపాదించిన బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులను మాత్రం కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. వర్షపు నీరు సజావుగా వెళ్లేందుకు అవసరమైన డ్రైనేజీ పనులను అడ్డుకోకుండా, మురుగునీరు పాందేన్‌వాగులో కలవకుండా శాస్త్రీయమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచిస్తున్నారు. పాందేన్‌వాగు సహజ ప్రవాహ వ్యవస్థను, పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సమితి ప్రతినిధులు డిమాండ్ చేశారు.







దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రపంచంలోనే తొలి న్యాయ కళాశాల

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం.. తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ప్రకటన


యతీంద్ర సప్తతి రెండో రోజు వేడుకల్లో జీయర్ సంస్థల సేవా కార్యక్రమాల ప్రదర్శన



గండిపేట్‌క్రైమ్ మిర్రర్: దృష్టిలోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రపంచంలోనే తొలిసారిగా ప్రత్యేక న్యాయ కళాశాలను ఏర్పాటు చేసేందుకు శ్రీ చిన్నజీయర్ స్వామీజీ సంకల్పం కార్యరూపం దాల్చనుంది. ఈ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తుకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆమోదం తెలిపిందని మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కళాశాల కార్యకలాపాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆయన ప్రకటించారు. ముచ్చింతల్‌లో శ్రీ చిన్నజీయర్ స్వామీజీ 70వ తిరునక్షత్ర మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న యతీంద్ర సప్తతి వేడుకల రెండో రోజు కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ సమక్షంలో మాట్లాడిన ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి.. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు న్యాయ విద్యను అందుబాటులోకి తీసుకురావడం విద్యారంగంలో కీలక ముందడుగు అవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే నేత్ర విద్యాలయ జూనియర్, డిగ్రీ కళాశాలలు దృష్టిలోపం ఉన్న విద్యార్థులు స్క్రైబ్ సహాయం లేకుండానే ల్యాప్‌టాప్‌ల ద్వారా పరీక్షలు రాసే సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక న్యాయ కళాశాల ఏర్పాటు మరింత మంది దివ్యాంగ విద్యార్థులకు ఉన్నత విద్య, వృత్తి అవకాశాలను అందించనుందని అన్నారు. యతీంద్ర సప్తతి వేడుకల్లో భాగంగా రెండో రోజు భారత్‌తో పాటు విదేశాల్లో సేవలందిస్తున్న వివిధ జీయర్ సంస్థల ప్రతినిధులు తమ సంస్థల కార్యకలాపాలను ఆడియో, వీడియో ప్రజెంటేషన్ల ద్వారా చిన్నజీయర్ స్వామీజీకి వివరించారు. వేలాది మంది భక్తుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (జెట్), వికాస తరంగిణి, జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ (జీవా), స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ, దివ్య సాకేతం, ఉభయ వేదాంత ఆచార్య పీఠం, బదరి అష్టాక్షరి క్షేత్రీయ అన్నదాన శాఖ సంఘం (బకాస్) తదితర సంస్థలు పాల్గొన్నాయి. భారత్‌లోని వివిధ రాష్ట్రాలతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్‌లోని సంస్థల శాఖల ప్రతినిధులు కూడా తమ సేవా కార్యక్రమాలను వివరించారు. భగవద్ రామానుజాచార్యుల సందేశాన్ని ఆధ్యాత్మిక, సామాజిక రంగాల్లో విస్తరించాలనే చిన్నజీయర్ స్వామీజీ సంకల్పానికి అనుగుణంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజెంటేషన్లలో వివరించారు. జీయర్ ఆశ్రమాల్లో నిర్వహిస్తున్న వేద గురుకులాల ద్వారా ప్రాచీన భారతీయ విజ్ఞాన సంపదను భావితరాలకు అందించడంతో పాటు అంతరించిపోతున్న వేద శాఖల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులు, గిరిజన విద్యార్థుల కోసం విద్యాసంస్థలను నిర్వహిస్తూ వెనుకబడిన వర్గాలకు విద్యావకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. పెద్దజీయర్ స్వామీజీ స్థాపించిన ఉభయ వేదాంత ఆచార్య పీఠం, బకాస్ సంస్థల ద్వారా శిథిలావస్థకు చేరిన ఆలయాల పునరుద్ధరణ, బదరీనాథ్ తదితర పుణ్యక్షేత్రాలకు వచ్చే యాత్రికులకు ఆశ్రయం, అన్నదాన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లోనూ ఆధ్యాత్మిక సేవలను విస్తరించడంలో చిన్నజీయర్ స్వామీజీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అమెరికాలో జెట్ సంస్థ అనేక నగరాల్లో విస్తరించి వృద్ధులకు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు యువతకు ప్రజ్ఞ కార్యక్రమం ద్వారా విలువలు, సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తోందని వివరించారు. వివిధ సంస్థల సేవా కార్యక్రమాలను అభినందించిన చిన్నజీయర్ స్వామీజీ.. భగవద్ రామానుజాచార్యుల సందేశాన్ని దేశవిదేశాల్లో విస్తరించేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. తనకు లభిస్తున్న గుర్తింపు, గౌరవం వెనుక వేలాది మంది స్వచ్ఛంద సేవకులు, దాతల అంకితభావం ఉందని పేర్కొన్నారు. తాను పెద్దజీయర్ స్వామీజీ తీర్చిదిద్దిన ఒక సాధనమాత్రుడినని, భక్తులు, సేవకుల సహకారంతోనే కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని వినమ్రంగా తెలిపారు. రెండో రోజు ఉదయం సాకేత రామాలయంలో శ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామీజీ ఆధ్వర్యంలో సంపూర్ణ సుందరకాండ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. హనుమంతుడికి లక్ష అరటిపండ్లు, లక్ష కొబ్బరికాయలు, లక్ష వడలు సమర్పించడంతో పాటు 108 కిలోల తేనెతో అభిషేకం నిర్వహించారు. యతీంద్ర సప్తతి వేడుకల్లో భాగంగా నవంబర్ 10న మూడో రోజు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 8.30 గంటలకు తీర్థగోష్ఠి, జీవా పరిశోధన, ప్రచురణ విభాగం రూపొందించిన పుస్తకాల ఆవిష్కరణ జరగనుంది. ఉదయం 11 గంటల నుంచి తెలంగాణ జానపద కళాకారుల బృందాలు, సంకీర్తన మండలి ప్రదర్శనలు ఉంటాయి. సాయంత్రం 4.30 గంటలకు ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ శ్రీ నరసింహస్వామికి ప్రార్థన, హారతి నిర్వహించనున్నారు. అనంతరం భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేసి కొత్త ప్రపంచ రికార్డు సాధించే లక్ష్యంతో పాల్గొననున్నారు.

ఇందిరానగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కాలనీ వాసుల వినతి



గండిపేట్‌క్రైమ్ మిర్రర్: గ్రేటర్ హైదరాబాద్ 123వ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని కాలనీ అధ్యక్షుడు దన్నాడ లక్ష్మణ్ కోరారు. ఈ మేరకు కాలనీ వాసులు స్థానిక నాయకుడు నల్లగొప్పుల హరీష్ గౌడ్ చొరవతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాలనీ వాసులు ఆయనకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి తమ అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కాలనీలో రోడ్ల పరిస్థితి మెరుగుపరచాలని, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలని, వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరా, మంచినీటి సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ అధ్యక్షుడు దన్నాడ లక్ష్మణ్ కోరారు. నిరుపయోగంగా ఉన్న పాత మంచినీటి ట్యాంకును తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చి, కాలనీ ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రోజువారీ అవసరాలకు సరిపడా నీరు అందక కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన సానుకూలంగా స్పందించినట్లు కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, పుష్పరాజ్, పరశురాం, సాంబ, రాములు, మల్లేష్, మహదేవ్‌తో పాటు ఇందిరానగర్ కాలనీ మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాటేదాన్ ప్లాస్టిక్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం





గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని ఓ ప్లాస్టిక్ ఫ్యాక్టరీలో బాణాసంచా పేలుళ్లతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో ఫ్యాక్టరీ పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రమాద సమాచారం అందుకున్న డీసీపీ శ్రీనివాస్, సీఐ శ్రీనివాసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. అగ్నిప్రమాదం జరిగిన తీరును, ఫ్యాక్టరీలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై వివరాలు సేకరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు బాస శ్రీనివాస్ నేత, గట్టయ్య, కళ్లెం లక్ష్మారెడ్డి, సురేష్ యాదవ్, పోగుల సుధీర్ తదితరులు కూడా ఘటనాస్థలాన్ని సందర్శించారు. ప్రమాద తీవ్రతను పరిశీలించి సంబంధిత వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతాల్లో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అగ్నిప్రమాదానికి గల అసలు కారణాలను పూర్తిస్థాయిలో విచారించి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారిశ్రామిక ప్రాంతాల్లోని ఫ్యాక్టరీలు, గోదాంలలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాల అమలుపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు.

పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి కానుకలు

భవానీ కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుస్తులు, స్వీట్ల పంపిణీ.. నూతన కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



గండిపేట్‌క్రైమ్ మిర్రర్: దీపావళి పండుగను పురస్కరించుకుని సమాజ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులకు భవానీ కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా నిలిచింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగీర్ డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అసోసియేషన్ నూతన కమిటీ ఆధ్వర్యంలో దుస్తులు, స్వీట్లు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భవానీ కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్మికులకు దీపావళి కానుకలు అందజేశారు. పండుగ వేళ కార్మికులతో ఆనందాన్ని పంచుకుంటూ వారి సేవలను గుర్తించి అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ ఎంతో కష్టపడుతున్నారని, వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. సమాజం ఆరోగ్యంగా ఉండటంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పండుగ వేళ వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారి జీవితాల్లోనూ ఆనందం నింపాలనే ఉద్దేశంతో దుస్తులు, స్వీట్లు అందజేసినట్లు తెలిపారు. భవానీ కాలనీ అభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతగా ప్రజోపయోగ, సేవా కార్యక్రమాలకు తమ అసోసియేషన్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవానీ కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ కుమార్ డి, ఉపాధ్యక్షుడు కె. లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రావు, సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య, కోశాధికారి రాజశేఖర్, మహిళా ప్రతినిధి అర్చన పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు క్రిస్టోఫర్, అనూప్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, సందీప్, నందకుమార్ రెడ్డి, కిరణ్ బుడ్డే, జనార్దన్, అనిల్ కుమార్ రెడ్డి, పవార్‌తో పాటు కాలనీ వాసులు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, చక్రధర్ రెడ్డి, శాంతి రెడ్డి, మానస, రేఖ, సరిత రెడ్డి, మాధవి, మహేష్, మాధురి, పవన్, నవీన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి కానుకలు

శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వస్త్రాల పంపిణీ




గండిపేట్‌క్రైమ్ మిర్రర్: దీపావళి పండుగను పురస్కరించుకుని సమాజ ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు పండుగ కానుక అందించారు. కాలనీ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, సౌకర్యం కోసం పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ ఎంతో కష్టపడుతున్నారని, వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. పండుగ వేళ వారి జీవితాల్లోనూ ఆనందం, సంతోషం నింపాలనే ఉద్దేశంతో ఈ వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. కార్మికులను గౌరవించడం అంటే వారి శ్రమను గౌరవించడమేనని, వారి సేవలకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, గౌరవం కోసం శ్రీ వెంకటేశ్వర కాలనీ ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ది సిటిజన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్ మాట్లాడుతూ.. సమాజానికి నిస్వార్థంగా సేవలందించే పారిశుద్ధ్య కార్మికులను పండుగల సమయంలో గుర్తించి గౌరవించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవత్వం, సేవాభావం, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు సాగర్, సురేంద్ర, సుజాత, రూప, కోటి, జస్వంత్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వస్త్రాలు అందుకున్న పారిశుద్ధ్య కార్మికులు కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

శంషాబాద్ మండలంలో ఘనంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు

లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్‌క్రైమ్ మిర్రర్: నిరుపేదల సొంతింటి కల సాకారమై, కొత్త ఇంట్లో దీపావళి పండుగ జరుపుకుంటున్న కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. నూతనంగా ఇళ్లు మంజూరై, గృహప్రవేశాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే స్వయంగా దీపాలు వెలిగించి కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరిన సందర్భంగా వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ ప్రజా ప్రభుత్వం వారి సొంతింటి కలను సాకారం చేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబానికి జీవితకాల స్వప్నమని, ఆ కల నెరవేరిన వేళ వారి ఇంట్లో దీపావళి వేడుకల్లో భాగస్వాములు కావడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. కొత్త ఇంట్లో ఎమ్మెల్యే సమక్షంలో దీపాలు వెలిగించుకుని దీపావళి జరుపుకోవడం పట్ల లబ్ధిదారుల కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అత్తాపూర్‌లో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ!

- తెలంగాణ రక్షణ సేనలో చేరిన యువ నాయకుడు త్రిలోక్ సింగ్

- రాజేంద్రనగర్‌లో భారీగా యువత చేరేందుకు సిద్ధంగా ఉందన్న నీరుడు సర్వేష్ ముదిరాజ్

గండిపేట్‌క్రైమ్ మిర్రర్: రాజేంద్రనగర్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అత్తాపూర్ డివిజన్‌కు చెందిన యువ నాయకుడు త్రిలోక్ సింగ్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలో చేరారు. నీరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి నీరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ పట్ల యువతలో ఆదరణ పెరుగుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో యువత తెలంగాణ రక్షణ సేనలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. యువ నాయకుల చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. త్రిలోక్ సింగ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలకు ఆకర్షితుడై తెలంగాణ రక్షణ సేనలో చేరినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాతర్ల దశరథ్ ముదిరాజ్, బోనగిరి ఇంద్ర, మహిళా నాయకురాలు, నవీన్ గౌడ్, చేవెళ్ల శ్రీకాంత్, ప్రవీణ్ నాయక్, వరుణ్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు. అత్తాపూర్‌తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతం చేస్తామని నాయకులు తెలిపారు.



పోచమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

గండిపేట(క్రైమ్ మిర్రర్): దీపావళి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం వద్ద దాతల సహకారంతో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, స్థానిక ప్రముఖులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ.. దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో చీకట్లను తొలగించి సుఖసంతోషాలు, విజయాల వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, పోచమ్మ అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. దీపావళి అమావాస్య సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు ముందుకు వచ్చిన దాతల సేవా నిరతిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో ఇటువంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో సోదరభావం, ఐక్యత, సేవా స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సెంట్రింగ్ శంకర్, మల్లేష్, కృష్ణ, బాయికాడి అంజప్ప, టీవీ9 శ్రీను, భాగ్యమ్మ, మోహన్, శివ, శ్రీను, ఉదయ్, రాజు, మణికుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పండుగ రోజున నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కమాన్ పూర్ మండల కేంద్రంలో ఘనంగా అలాయ్ బలయి వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్‌లి



పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ నవంబర్ 9 న్యూస్: కమాన్పూర్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ అంబేద్కర్ స్టార్చ్ ఆవరణలో వన్ వరల్డ్ వన్ పీపుల్ వ్యవస్థాపకుడు రానవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో అలై బలయి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గాండ్ల మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కమాన్పూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తాటికొండ శంకర్ బిజెపి మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ బిఆర్ఎస్ యువత అధ్యక్షులు బొమ్మగాని అనిల్ బిజెపి జిల్లా నాయకులు మచ్చ గిరి రాము బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూంపల్లి రాజయ్య, మత్స్య శాఖ చైర్మన్ గడప కృష్ణమూర్తి పాల్గొని అలైబాలయా కార్యక్రమం గురించి మాట్లాడడం జరిగింది ఉదయం ప్రారంభమైన వేడుకలు మధ్యాహ్నం భోజన కార్యక్రమం అనంతరం కొంత విరామం తీసుకుని సాయంత్రం ఏడు గంటలకు లక్ష్మి పూజ స్థానిక పురోహితుల చేత నిర్వహించడం జరిగింది . ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ మాట్లాడుతూ ఎలాంటి స్వలాభం చూసుకోకుండా నిస్వార్థంగా కొన్ని సంవత్సరాలుగా కమాన్పూర్ మండలంలో అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రానవేణి లక్ష్మణ్ ని కొనియాడారు కార్యక్రమం వేడుకలను ఉద్దేశించి ప్రస్తుత సమాజంలో మానవీయ విలువలు లేకుండా పోతున్నాయని ఇటువంటి తరుణంలో ఆలయ్ బాలయా కార్యక్రమం మానవ విలువల పట్ల బంధాలు అనుబంధాలు సమాజంలో కోల్పోతున్న అనేకమైన విలువలను ఇలాంటి ప్రోగ్రాం ద్వారా ఒకరిని ఒకరు అలై బలయా చేసుకోవడం మానవ బంధాలను మరొకసారి గుర్తుకు తెస్తున్నాయని పార్టీలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు కార్యక్రమ సభ అధ్యక్షుడు వడ్లకొండ తిరుపతి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ వ్యవస్థాపకుడు జంగాపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నగనూరి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్క రవి బిజెపి జిల్లా నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ జంగాపల్లి అజయ్ దాసరి సురేందర్ గుర్రం లక్ష్మీ మల్లు నక్క శంకర్ హెచ్ఎంఎస్ నాయకులు హెచ్ ఎం స్ నాయకులు నజీమ్, పిన్నింటి రవీందర్ రెడ్డి తీగల శ్రీధర్ జంగాపల్లి అజయ్ చత్రపతి శివాజీ అధ్యక్షులు శేఖర్ చిప్పకుర్తి కనుక దాసరి రామచందర్ స్థానిక విలేఖరి కొండ రమేష్ మెకానిక్ సత్యం గుల్గం సతీష్ తదితరులు పాల్గొన్నారు

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 మంగళవారం 10-11-2026

మంచిర్యాలలో వైద్య సేవలు మరింత బలోపేతం: కలెక్టర్ కుమార్ దీపక్

ఆదర్శ వైద్య కేంద్రంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తీర్చిదిద్దుతాం

జనవరి 26 నాటికి కొత్త ఆసుపత్రి భవనంలో వైద్య సేవల ప్రారంభం

ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో కలిసి 2 నూతన అంబులెన్సులు ప్రారంభం



మంచిర్యాల నవంబర్ 9 (క్రైమ్ మిర్రర్) : మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిని రాష్ట్రంలోనే ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2 నూతన అంబులెన్సులను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అశోక్, ఆర్.ఎం.ఓ. శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి రూ. 9 కోట్లకు పైగా నిధులు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డిఎంఎఫ్) నిధుల నుంచి వైద్య రంగానికి రూ. 9 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పాత వైద్య పరికరాలను మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, వెంటిలేటర్ల కొరతను అధిగమించడానికి మాతా శిశు ఆసుపత్రికి 4, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి 6 చొప్పున మొత్తం 10 నూతన వెంటిలేటర్లను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు.

ఇప్పటికే రూ. 4 కోట్లకు పైగా విలువైన వైద్య పరికరాల కొనుగోలు పూర్తికాగా, అదనంగా మరో రూ. 4.2 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మహిళల కోసం సుమారు రూ. 80 లక్షలతో 2 ల్యాపరోస్కోపీ యూనిట్లను కొనుగోలు చేస్తున్నామని, హెచ్ఐవి, హెపటైటిస్-బి వంటి హైరిస్క్ రోగుల కోసం మాతా శిశు ఆసుపత్రిలో ప్రత్యేక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో రోజూ సుమారు 1,700 నుండి 2,000 మంది వరకు అవుట్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. మంచిర్యాలతో పాటు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న రోగులకూ ఎలాంటి వివక్ష లేకుండా నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయితే పడకల సంఖ్య మరింత పెరగనుందని, లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్ ఏర్పాటుతో పాటు ట్రామా కేర్, ఐసీయూ, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్ సేవలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని వివరించారు.వైద్య విద్యను ప్రోత్సహించేలా ప్రభుత్వ వైద్య కళాశాలకు 15 పీజీ సీట్లు మంజూరయ్యాయని, త్వరలోనే కార్డియాలజిస్ట్ నియామకంతో పాటు క్యాత్‌ల్యాబ్ ఏర్పాటుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి, జనవరి 26, 2027 నాటికి కొత్త భవనంలో వైద్య సేవలు ప్రారంభించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

పేదలకు ఉచిత వైద్యమే లక్ష్యం: ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.. వైద్యం, విద్య ప్రజలకు అత్యంత కీలకమైన రంగాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది పరిమిత వనరులతోనూ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయితే ప్రస్తుత సమస్యల్లో దాదాపు 50 శాతం పరిష్కారమవుతాయన్నారు. హైదరాబాద్‌లో లభించే ఆధునిక వైద్య సదుపాయాలను ఆరోగ్యశ్రీ ద్వారా ఇక్కడి పేదలకు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్సులు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో పనిచేయాలని, కమీషన్ల కోసం రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. అంబులెన్స్ ఛార్జీలు, సేవలపై రాబోయే 10 రోజుల్లో అధికారులతో సమావేశమై స్పష్టమైన విధివిధానాలు రూపొందిస్తామని స్పష్టం చేశారు. జనవరి 26న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని ఘనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.



పశువే దైవం...సంప్రదాయమే ప్రాణం..!

రావిర్యాలలో యాదవుల ఘన సదర్ వేడుకలు...!

యాదవన్నల సదర్ జాతర.. దున్నపోతుల సందడితో దద్దరిల్లిన ఊరు.!

గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులతో కళకళలాడిన రావిరాల

పూర్వీకుల సంప్రదాయాన్ని నిలబెట్టిన యాదవ సోదరులు

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామంలో సదర్ వేడుకలు అత్యంత ఘనంగా, వైభవంగా జరిగాయి. గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో యాదవ సోదరుల ఉత్సాహం, వారి సంస్కృతి పట్ల ఉన్న అభిమానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీపావళి మరుసటి రోజున ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా యాదవ సోదరులు తమ దున్నపోతులను అందంగా అలంకరించి ఊరేగించారు. తమ జీవనాధారమైన పశుసంపదకు కృతజ్ఞతగా, తమ పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాన్ని కాపాడుతూ ఈ సదర్ వేడుకను జరుపుకోవడం తమకు ఎంతో గర్వకారణమని యాదవ సంఘ సభ్యులు తెలిపారు. దున్నపో...

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ప్రభుత్వ పరిహారం అందేలా కృషి: రఘునాథరెడ్డి



రామకృష్ణ నవంబర్ 9 (క్రైమ్ మిర్రర్): మున్సిపాలిటీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న 10వ వార్డుకు చెందిన మెరుగు విష్ణు ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో ఒక గది పాక్షికంగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ బాధితుడి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదంలో ప్రాణనష్టం జరగలేదని, ఆస్తి నష్టం జరగడం బాధాకరమని అన్నారు. జరిగిన నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరిహారం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

మాదాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు...

ప్రభాత సూర్య కొండాపూర్ : కొండాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్ లో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గంగారాం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదర్ సమ్మేలోనికి ముఖ్య ప్రముఖులు అతిథులుగా తదితరులు పాల్గొని చూసి సంతోషించారు సేవకులు మాట్లాడుతూ పోచమ్మ, మహంకాళి దేవాలయం, మల్లన్న దేవాలయం నుండి మాదాపూర్ ఊర గుడిని దర్శించుకొని, అయ్యప్ప సొసైటీలో స్టేజ్ దగ్గర దున్నపోతు సన్నాసులో పాల్గొని తప్పకుండా విజయం సాధిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సదర్ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని వారు తెలిపారు.



ప్రజాస్వామ్యం వెల్లివిరిస్తే ఎలా ఉంటుందో కడప జిల్లా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి: చంద్రబాబు

స్థానిక సంస్థల ఎన్నికల్లో 58.9 శాతం ఓట్లతో కూటమి చారిత్రక విజయం

వంద పట్టణ స్థానిక సంస్థల్లో 94 చోట్ల పాగా వేసిన కూటమి పార్టీలు

28 జిల్లాల్లో 27 జెడ్పీలను గెలుచుకుని గ్రామీణ ప్రాంతాల్లోనూ తిరుగులేని ఆధిపత్యం

మేయర్లు, చైర్‌పర్సన్లలో మహిళలకు 60 శాతం, వెనుకబడిన వర్గాలకు 62.9 శాతం ప్రాతినిధ్యం

ప్రజాస్వామ్యబద్ధంగా, అత్యంత స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజా తీర్పు ఏ విధంగా ఉంటుందో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిరూపించాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎటువంటి భయభ్రాంతులు, ప్రలోభాలు లేకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, అందుకే కూటమికి ఇంతటి అపూర్వమైన విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు, ఓట్ల సరళి, అభ్యర్థుల ఎంపికలో చూపిన సామాజిక న్యాయాన్ని గణాంకాలతో సహా ముఖ్యమంత్రి సమగ్రంగా విశ్లేషించారు. ప్రజాస్వామ్యం వెల్లివిరిస్తే ఫలితాలు ఎలా ఉంటాయో కడప జిల్లా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖపట్నంలో 2.47 లక్షలు, విజయవాడలో 1.30 లక్షలు, గుంటూరులో 96 వేలకు పైగా మెజారిటీలతో నగరాలు కూటమిని ఆదరించాయన్నారు. ముఖ్యంగా దశాబ్దాల తర్వాత పులివెందులలో ఓటర్లు ఎటువంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేశారని, ఫలితంగా 13,875 ఓట్ల భారీ మెజారిటీతో మున్సిపల్ చైర్‌పర్సన్ పదవితో పాటు 40 వార్డుల్లో 37 వార్డులను కూటమి కైవసం చేసుకుందని తెలిపారు. కడప కార్పొరేషన్‌లో 65,588 ఓట్ల ఆధిక్యంతో పాటు 66 వార్డుల్లో 64 స్థానాల్లో కూటమి అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారన్నారు. కడప జిల్లాలోని మొత్తం 9 పట్టణ స్థానిక సంస్థలనూ ప్రజలు కూటమి చేతిలో పెట్టారని, రౌడీ రాజకీయాలకు ప్రజలు శాశ్వతంగా చరమగీతం పాడారని పేర్కొన్నారు. పట్టణ, పరిషత్ ఎన్నికల్లో కలిపి కూటమి పార్టీలు (టీడీపీ, జనసేన, బీజేపీ) ఏకంగా 58.9 శాతం ఓట్లను సాధించాయని ముఖ్యమంత్రి తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి 55.3 శాతం ఓట్లు రాగా, తాజా ఎన్నికల్లో అది మరో 3.6 శాతం పెరగడం ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన ఆమోద ముద్ర అని పేర్కొన్నారు.

మాదాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు...



ప్రభాత సూర్య కొండాపూర్ : కొండాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్ లో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదర్ సమ్మేలోనికి ముఖ్య అతిథులుగా ప్రముఖులు చూసి సంతోషించారు సేవకులు మాట్లాడుతూ పోచమ్మ, మహంకాళి దేవాలయం, మల్లన్న దేవాలయం నుండి మాదాపూర్ ఊర గుడిని దర్శించుకొని, అయ్యప్ప సొసైటీలో స్టేజ్ దగ్గర దున్నపోతు సన్నాసులో పాల్గొని తప్పకుండా విజయం సాధిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సదర్ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని వారు తెలిపారు.

కేటీఆర్ గడ్డం పెంచుకుని, విచిత్ర వేషధారణతో గ్రామాల్లో తిరుగుతున్నారు: సీఎం రేవంత్ రెడ్డి

సొంత చెల్లెలు కవితను ఇంటి నుంచి బయటకు పంపిన క్రూరుడు కేటీఆర్ అని రేవంత్ విమర్శ


మహిళా సాధికారతపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదన్న ముఖ్యమంత్రి

కొడంగల్ నియోజకవర్గంలో మహిళా సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం

రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.5 లక్షల మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పంపిణీ ప్రారంభం

2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని వెల్లడి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఒక క్రూరమైన వ్యక్తి అని, సొంత చెల్లెలు కవితను సైతం ఇంట్లో నుంచి బయటకు గెంటేశారని సీఎం ఆరోపించారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్‌కు ఏమాత్రం లేదని ఆయన విమర్శించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల (గ్రూప్+) మహిళలతో నిర్వహించిన సమ్మేళనంలో పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తీరుపై విమర్శలు గుప్పిస్తూ.. గడ్డం పెంచుకుని, వింత వేషధారణలతో కేటీఆర్ గ్రామాల్లో తిరుగుతున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆయన చేసిన పనుల గురించి స్వయంగా ఆయన సోదరే వెల్లడించారని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళల కోసం ఏం చేశారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేదరికాన్ని అధిగమించాలంటే మహిళలు తమ పిల్లలను, ముఖ్యంగా ఆడబిడ్డలను ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు. 2034 నాటికి స్వయం సహాయక సంఘాల్లో ఒక కోటి మంది మహిళలను సభ్యులుగా చేర్చి, వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. తన పదవీ కాలంలో కోటి మంది మహిళలు లక్షాధికారులు, కోటీశ్వరులుగా మారితే తన జీవితానికి నిజమైన సార్థకత చేకూరుతుందని రేవంత్ రెడ్డి భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ వేదికపై నుంచే ముఖ్యమంత్రి 'చేయూత' పథకం కింద కొత్తగా 4.5 లక్షల మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ కొత్త పింఛన్లలో 3.5 లక్షల మంది ఒంటరి మహిళలు, వితంతువులు ఉన్నారని ఆయన వివరించారు. గత 34 నెలల్లో మహిళల కోసం రూ. 79,000 కోట్ల బ్యాంకు రుణాలను అనుసంధానించామని ముఖ్యమంత్రి వివరించారు. నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిటే రిజిస్ట్రేషన్ చేస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు కల్పించిన ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని రోజూ 37 లక్షల మంది వినియోగించుకుంటున్నారని, ఆర్టీసీకి ప్రభుత్వమే నేరుగా నిధులు సమకూరుస్తూ ఆ సంస్థను లాభాల బాట పట్టిస్తోందని వివరించారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.